WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఆగస్టు 11, 2024 | సంపుటి - 20 | సంచిక 331 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## కెటిఆర్ జైలుకెళ్లడం ఖాయం



### ఆ పని రేవంత్ చూసుకుంటారు

- బిఆర్ఎస్,బిజెపి విలీనం అంతా ట్రాష్
- బిఆర్ఎస్ ఔట్‌డేటెడ్ పార్టీ అన్న బండి



మాజీ మంత్రి కేటీఆర్ కు జైలు తప్పదని, ఆయన చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసునని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ విలీనం వార్తలను ఆయన కొట్టి పారేశారు. బిఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు.

**హైదరాబాద్,ఆగస్ట్10(నినాదం):**

కేటీఆర్ ను జైలుకు పంపే పనిని సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని బండి సంజయ్ చెప్పారు. తనతోపాటు ఎందరో బీజేపీ కార్యకర్తలను నాయకులను కేటీఆర్ జైల్లో వేసి హింసించారని దానిని తానింకా మర్చిపోలేదని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో చర్చలు జరిపినట్టు వస్తున్నవి ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ ఓ ఔట్ డేటెడ్ పార్టీఅని అన్నారు. కవిత బెయిల్ కు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా..? అంటూ ప్రశ్నించారు. ▸2లో..

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

### పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్:**
తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ▸2లో..




## హైదరాబాద్‌లో జోయిటిస్ విస్తరణ

### సెప్టెంబర్ నుంచి ప్రారంభం

కంపెనీ ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ

### పలు అంశాలపై అధికారులతో చర్చ

### వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్న సీఎం

ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది.

**హైదరాబాద్,ఆగస్టు10(నినాదం):**

అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడిరచాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ▸2లో..

### హైదరాబాద్ అనువైన ప్రాంతం..

ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. హైదరాబాదర్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు.

## త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

- మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం
- విధివిధానాలపై కసరత్తు

ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది.



**హైదరాబాద్,ఆగస్ట్10(నినాదం):**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు. రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు కొత్త రేషన్ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ హాజరయ్యారు.తెల్లరేషన్ కార్డుల పంపిణీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది.

2

## బంగ్లాలో మరోమారు అల్లర్లు

- సుప్రీం జడ్జిలు లక్ష్యంగా నిరసనలు
- తక్షణం జడ్జిలు రాజీనామా చేయాలంటూ ఆందోళన

**ఢాకా, నినాదం:**

బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయ మూర్తి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ▸2లో..





## కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా టీవీ సోమనాథన్

రెండేళ్ల పాటు పదవిలో ఉండేలా ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, నినాదం:** కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి టీవీ సోమనాథన్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ శనివారం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 30 నుంచి రెండేండ్ల పాటు స్వామినాథన్.. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా ఉంటారు. 1987 బ్యాచ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన టీవీ సోమనాథన్ ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు.

తరువాయి 2లో..

## వయనాడ్ బాధితులకు అండ

### క్షతగాత్రులకు మోడీ పరామర్శ

### ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం

- సిఎం పినరయ్‌తో కలసి పీఎం సమీక్ష
- అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ

02

కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు.





## 61 మంది ప్రయాణికుల దుర్మరణం

### బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం

### సావోపాలో వద్ద కుప్ప కూలిన విమానం

**న్యూఢిల్లీ, నినాదం:**
బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సావోపాలో వద్ద ఓ విమానం అదుపు తప్పి కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 61 మంది ప్రాణాలు కోల్పోయారు. సోషల్ మీడియాలో ఈ ప్రమాద దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. గాల్లో అదుపు తప్పి చక్కర్లు కొట్టిన విమానం ఒక్కసారిగా కూలిపోయింది. భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ▸2లో..

## జల విద్యుత్ ఉత్పత్తిని పెంచండి

- ప్రాజెక్టులు నిండుకోవండతో ప్రభుత్వం అప్రమత్తం
- అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష



జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తికి చీఫ్ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్, హైడల్ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

**హైదరాబాద్,ఆగస్ట్10(నినాదం):**

ఈ సందర్భంగా ఆయన థర్మల్, హైడల్ విద్యుత్ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆ శాఖల సీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిప్లాంట్‌లో కనీసం 17రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ▸2లో..

## మాల్దీవుల పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

- అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ

02

**న్యూఢిల్లీ, నినాదం:**
మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ అయ్యారు.

## రుణమాఫీతో రైతుల ముఖాల్లో ఆనందం

### గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికి 431.50 కోట్లు విడుదల

### రైతు అవగాహనా సదస్సులో మంత్రి పొన్నం

▸▸వివరాలు 2లో..



# హైదరాబాద్‌లో జోయింటిస్ విస్తరణ

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు.
జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.



## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిరదని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కో మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

## కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా టీవీ సోమనాథన్

క్యాబినెట్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టే వకూ క్యాబినెట్ సెక్రటేరియట్‌లో 'ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)'గా విధులు నిర్వర్తిస్తారని కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. కేంద్ర ఆర్థికశాఖలో 2019 నుంచి వ్యయ విభాగం కార్యదర్శిగా కొనసాగుతున్న టీవీ సోమనాథన్.. 2021లో ఆర్థికశాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు. నాటి నుంచి బ్జడెట్ తయారీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024`25 ఆర్థిక సంవత్సర బ్జడెట్‌లో సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షాల డిమాండ్లలో సమతుల్యత పాటిస్తూనే బ్జడెట్‌లో ఆర్థిక క్రమశిక్షణకు పెద్ద పీట వేశారు. 1987 బ్యాచ్ తమిళనాడు క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన సోమనాథన్ 2015 ఏప్రిల్ నుంచి 2017 ఆగస్టు వరకూ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో పని చేశారు. గతంలో కార్పొరేట్ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శిగా, ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ గానూ పని చేశారు.

## 61మంది ప్రయాణికుల దుర్మరణం

ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఘటనా స్థలానికి పక్కనే ఇళ్లున్నాయి. వాటి వెనకాల చెట్ల పొదల్లో కూలిపోయింది. విమానంలో ఉన్న వాళ్లలో ఒక్కరు కూడా ప్రాణాలతో లేరని అధికారులు వెల్లడిరచారు. ఈ ప్రమాదంలో ఓ ఇల్లు ధ్వంసమైనట్టు తెలిపారు. స్థానికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లూలా డా సిల్వా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ ఓ నిముషం మౌనం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై స్పందించింది. కాస్కావెల్ నుంచి టేకాఫ్ అయిన విమానం..విన్హెడో టౌన్‌లో ప్రమాదానికి గురైనట్టు వెల్లడిరచింది. అయితే...ఈ ప్రమాదానికి కారణమేంటన్నది మాత్రం ఇంకా తెలియలేదని వివరించింది. విచారణ జరుగుతోందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. ప్రస్తుతానికి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతోంది. ప్రమాదానికి ముందు చేసిన ట్రాకింగ్ ప్రకారం విమానం 4,100 అడుగుల ఎత్తులో ఉంది. సావోపాలోకి వచ్చే సమయంలోనే ఇలా కుప్ప కూలిపోయింది. ప్రత్యక్ష సాక్ష్యులు ఈ ప్రమాదాన్ని తలుచుకుని వణికిపోతున్నారు. కొంచెంలో పెను ప్రమాదం తప్పిందని, లేకపోతే విమానం నేరుగా తమ ఇళ్లపై పడిపోయేదని వివరిస్తున్నారు. ఈ శబ్దం వినగానే ఒక్కసారిగా గుండె ఆగిపోయినట్టుగా అనిపించిందని అంటున్నారు. ఈ శబ్దం విన్న వెంటనే చాలా మంది బయటకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇళ్ల వెనకాలే పొదల్లో విమానం పడిపోవడాన్ని చూసి షాక్ అయ్యారు.

# జల విద్యుత్ ఉత్పత్తిని పెంచండి

**మొదటిపేజీ తరువాయి**

ప్రజల అవసరాలు తీర్చేందుకు నిబద్ధతతో పని చేయాలని స్పష్టం చేశారు. పనిలో నిర్లక్ష్యం, అలసత్వానికి తావు లేదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అంటేనే ప్రజల కోసం నిరంతరం పనిచేసే శాఖ అని చెప్పుకొచ్చారు. 24/7 పని చేయాల్సిన అత్యవసర శాఖ అనే విషయాన్ని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు. విద్యుత్ ఉత్పత్తిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులకు చెప్పారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, తద్వారా ఏర్పడిన నష్టం గురించి అధికారులకు వివరించారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని చెప్పారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదకతకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వినేందుకు, పరిష్కరించేందుకు తాను 24గంటలూ అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో జేఎమ్డీ శ్రీనివాస్, ఎనర్జీ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జెన్కో డైరెక్టర్లు, సీఈలు హాజరయ్యారు.

# రుణమాఫీతో రైతు ముఖాల్లో ఆనందం



**సిద్దిపేట, నినాదం:**

దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదిక క్లస్టర్‌లో మంత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన పొన్నం.. ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్నవారికి రుణమాఫీ జరిగిందన్నారు. వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్నా అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని మంత్రి సూచించారు. మీకు కావాల్సిన పథకాలపై దరఖాస్తు చేసుకున్న నుంచి బ్యాంక్ లోన్ల వరకు అన్ని ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలన్నారు. ఈ క్రమంలో వారం రోజుల్లో రూ.2లక్షల వరకూ రైతు రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడిరచారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని మంత్రి కొనియాడారు. ఇప్పటికే రూ.లక్ష లోపు, రూ.1.50లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు మాఫీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. వచ్చే వారం రోజుల్లోగా రూ.2లక్షల వరకు మాఫీ చేసి అన్నదాతలకు అండగా నిలుస్తామని చెప్పుకొచ్చారు. సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ రాని వారు ప్రతిపక్షాల మాటలకు భయపడి ఆందోళనకు గురి కావద్దని సూచించారు. నగదు జమ కాని వారు కంగారు పడొద్దని, మాఫీకి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ అందని లబ్దిదారులు స్థానిక మండల కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని మంత్రి పొన్నం చెప్పారు. వ్యవసాయంలో మంచి లాభాలు ఆర్జించాలంటే సంప్రదాయ పంటలకు భిన్నంగా వాణిజ్య పంటలు వేయాలని రైతులకు సూచించారు. అధిక ఆదాయం పొందేందుకు భిన్నమైన పంటలు ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు.

# మాల్దీవుల పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, నినాదం:**
మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజులపర్యటనలో భాగంగా ఆగస్టు 11వరకు అక్కడే ఉండనున్న ఆయన.. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరిలో జైశంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే.భేటీకి సంబంధించి 'ఎక్స్'లో స్పందించిన జైశంకర్.. అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ కావడం విశేషమన్న ఆయన.. భారత ప్రధాని మోదీ తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు. తమ ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం భారత్`మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. అనంతరం ముయిజ్జు మాట్లాడుతూ.. తమ మిత్రదేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ఉంటుందని.. మాల్దీవులకు అవసరమైనప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని అన్నారు.

# వయనాడ్ బాధితులకు అండ

**తిరువనంతపురం:**

కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాఅధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును



ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢల్లీినుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# కెటిఆర్ జైలుకెళ్లడం ఖాయం

కోర్టు అంశాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదని చెప్పారు. రాష్ట్రంలో నిజాయితీగా పనిచేసే ఐపీఎస్ లకు ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. బిఆర్ఎస్ కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ పోస్టింగులు ఇస్తునారని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు మధ్య పెద్దగా తేడా ఏమిలేదని, అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని బండి సంజయ్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడి కోసమే అమెరికా వెళ్లారనటం సరికాదని బండి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని, అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది వాళ్ల పై ఆధారపడి ఉంటుందని అన్నారు. అసదుద్దీన్ ఓ వైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చా లా చోట్ల కబ్జా చేశారని విమర్శించారు. సవరణ బిల్లు ఆమోదం పొందితే అన్ని విషయాలు బయటికి వస్తాయని విరించారు. వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ ఎవరనేది జాతీయ అధ్యక్షుడు నడ్డా డిసైడ్ చేస్తారని అన్నారు. అధినాయకత్వం నిర్ణయమే పార్టీకి శిరోధార్యమని చెప్పారు.కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలయ్యాయని.. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. హైకమాండ్ ఎవర్నిబీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా నియమిస్తే వారి నేతృత్వంలో పని చేస్తామన్నారు.



# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీలో లబ్దిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పనలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రివర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక 7.5 ఎకరాల లోపు భూమి ఉన్నవారినే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారినే అర్హులుగా నిర్ణయించాలని సూచించారు. అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని ఉపసంఘం నిర్ణయించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేఖలు రాసి సూచనలు తీసుకోవాలని నిర్ణయించింది. రెండు రాష్టాల్లో రేషన్ కార్డులున్న వారికి ఆప్షన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సక్సేనా కమిటీ సిఫారసులను రేషన్ కార్డుల మంజూరుకు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులుండగా.. పెండిరగులో 10 లక్షల దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.

# బంగ్లాలో మరోమారు అల్లర్లు

అలాగే ఇతర న్యాయమూర్తులు దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసనలు చేశారు. దాంతో ఆయన దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని వెల్లడిరచారు. బంగ్లా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసనకారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్ధంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరుగుతోన్న ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీటిన వెనక విదేశీ హస్తం ఉందంటూ కథనాలు వెలువడ్డాయి. మరో రెండు నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. అందుకు వేదిక బంగ్లాదేశ్. ఇప్పుడు అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉండటంపై క్రికెట్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లేయర్ల భద్రతపై తమకు హామీ ఇవ్వాలని ఆ దేశ ఆర్మీ చీఫ్‌కు బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. ఆర్మీ చీఫ్ వాకెర్ ఉజ్ జమాన్‌కు బీసీబీ లేఖ రాసినట్లు కథనాలు వచ్చాయి. అక్టోబరు 3వ తేదీ నుంచి 20 వరకు పొట్టి కప్ జరగనుంది. సెప్టెంబర్ చివరివారంలో వార్మప్ మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులపై ఐసీసీ కూడా నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఒకవేళ అక్కడ వీలుకాకపోతే.. భారత్‌తోపాటు యూఏఈ, శ్రీలంకను ఇతర ఛాయిస్‌గా ఐసీసీ భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.



నినాదం

## సంపాదకీయం

# బడ్జెట్ సమావేశాలు ముగించారు !

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి ఏడాది కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగుతున్నాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. బడ్జెట్ సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. పెద్దగా చర్చలు సాగలేదు. బడ్జెట్ క్రతువును ముగించేలా నిర్ణయాలు జరిగాయి. మమ అనిపించి పార్లమెంట్ సమావేశాలు ముగించారు. ఎప్పుడూ నాలుగైదు రోజులు ముందే సమావేశాలు ముగుస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. బంగ్లాదేశ్‌లో ఊచకోతలపైనా చర్చించలేదు. కనీసం చర్చించివుంటే..ప్రపంచం దృష్టికి దాష్టీకాలను తీసుకుని వచ్చే అవకాశం ఉండేది. ఇకపోతే ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటిలాగే తిరస్కరించారు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. జిఎస్టీపై ప్రశ్నలు లేవనెత్తితే ..అది ప్రజల సమస్యగా భావించి చర్చించాల్సిన ప్రభుత్వం విపక్షాలను ఎండగట్టేలా సమాధనం చెప్పిన తీరు జాతి మరువదు. మూడోదఫాలో మరింత సమర్థంగా,మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలప చర్చ జరిపి ఉంటే బాగుండేది. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. అందువల్ల సమస్యలను గుర్తించ చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. అయితే బడ్జెట్ సమావేశాల్లో మరిన్ని నిర్ణయాల కోసం ప్రజలు ఎదురు చూసినా ఫలితం దక్కలేదు. తిరంగా యాత్రను ప్రారంభించారు. ప్రజల్లో దేశభక్తి లేక కాదు. ప్రజల్లో ఉన్నంతగా నేతల్లోనూ భక్తి రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పడిపోకుండా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యవశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచు కోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు.140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడమే మంచిది. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి అసమానతలను చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. స్వాతంత్రోయత్సవాలు జరుపుకుంటున్న వేళ ఇవన్నీ చర్చిస్తే మంచింది. అలాగే మహిళల ప్రాతనిధ్యం పెంచే మహిళా బిల్లును కూడా ఆమోదింప చేయడం, కోల్డ్‌స్టోరేజీకి పంపడం జరిగింది. మొన్నటి ఎన్నికల నుంచే దీనిని అమలు చేసివుంటే మహిళలకు న్యాయం జరిగివుండేది. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాలకు శ్రీకారం చుట్టాలి. ఇకపోతే పార్లమెంట్ వర్షకాల సమావేశాలు శుక్రవారంతోముగిశాయి. లోక్ సభ వాయిదా పడిన వెంటనే స్పీకర్ ఓం బిర్లా తేనిటి విందు ఇచ్చారు. టీ పార్టీకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ సా, కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, చిరాగ్ పాశ్వాన్, ఎంపీలు సుదీప్ బందోపాధ్యాయ, కనిమోళి తదితరులు హాజరయ్యారు. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. స్పీకర్ తేనిటి విందుకు హాజరైన ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఎప్పుడూ ఉప్పు, నిప్పుగా ఉండే వీరు కలిసి ఫొటోలకు ఫోజిచ్చారు. వాస్తవానికి లోక్ సభ ఆగస్ట్ 12వ తేదీన వాయిదా పడాలి. సభా వ్యవహారాలు పూర్తయినందున సమావేశాలు ముగించామని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈసారి సభకు ఎక్కువ మంది సభ్యులు హాజరయ్యారని వివరించారు. సమావేశంలో బడ్జెట్ బిల్లుకు ఆమోదం లభించింది. జమ్ముకశ్మీర్ విభజన బిల్లు, ఇండియన్ ఎయిర్ క్రాఫ్ట్ బిల్లులకు కూడా సభ ఆమోదం లభించింది. వక్ఫ్ బిల్లుపై జెపిసిని వేశారు. ఇంతకు మించి ఈ సమావేశాల్లో పెద్దగా ప్రయోజనం చేకూర్చే అంశాలు లేవు.



# వ్యవసాయాన్ని పరిశ్రమగా అభివృద్ధి చేయాలి

### పంటల విధానంలో మార్పులకు శ్రీకారం చుట్టాలి

### సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా నిర్ణయాలు

**న్యూఢిల్లీ:**

రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండిరచినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలక పక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జటిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు.

మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.గిట్టుబాటు ధరలు రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటు న్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి.

ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 76సంవత్సరాలు పూర్తయినా ఈ కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండిరచినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మన రైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతు న్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని

# న్యాయం పొందడం.. పేదలకు ఖరీదైన వ్యవహారం!?





### 'ఉచితం'పై మరించ ప్రచారం అవసరం..

ఒకరు ఆటో డ్రైవర్.. అతడి నెల సంపాదన రూ. 10 వేలు దాటదు.. మరొకరు పోలీస్ డిపార్ట్ మెంట్ లో కీలక పోస్టులో ఉన్న వ్యక్తి.. లక్షన్నరకు పైగా జీతం.. పక్కపక్కనే ఉండే వీరి మధ్య ఇంటి స్థలానికి సంబంధించిన వివాదం నెలకొన్నది. సీఎంఓ, కలెక్టర్, మున్సిపాలిటీలకు ఫిర్యాదు చేస్తే ఆటో డ్రైవర్ కు చెందిన కొంత స్థలాన్ని పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన వ్యక్తి కబ్జా చేశాడని పురపాలక అధికారులు నిర్ధారించారు. అంతేకాకుండా సదరు డిపార్ట్ మెంట్ వ్యక్తి చేపడుతున్న నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని తేల్చారు. పోలీస్ స్టేషన్ లో ఆ ఖాకీపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. అయితే సదరు 'పోలీస్' ముందుగా జిల్లాలోని సివిల్ కోర్టు, ఆ తర్వాత హై కోర్టుల్లో కేసు వేశాడు. దీంతో ఆటో నడపనిదే రోజు గడవని సదరు డ్రైవర్ న్యాయం చేయాలని కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరుగుతున్నాడు. లాయర్ల ఫీజు అతడికి తీవ్ర భారంగా మారింది. న్యాయం చేయాల్సిన పురపాలక అధికారులు కేవలం పేపర్ వర్క్ పూర్తి చేసి.. ఇప్పుడు కోర్టు కేసుల పేరుతో తప్పించుకుంటున్నారు. డబ్బులు ఖర్చు పెట్టనిదే న్యాయం పొందే పరిస్థితులు లేవని సదరు ఆటో డ్రైవర్ కు అర్థమైంది. ఆటో డ్రైవర్ ఆర్థిక పరిస్థితి గురించి పూర్తిస్థాయి అవగాహన ఉన్న సదరు 'పోలీస్' అతడి స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతూనే ఉన్నాడు. కేసుల పేరుతో కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరిగేలా.. లేకుంటే సదరు స్థలాన్ని విడిచిపెట్టేలా పరిస్థితి ఉత్పన్నం చేస్తున్నాడు. న్యాయస్థానాలు, న్యాయవాదులు, కేసుల గురించి సరైన అవగాహన లేని ఆటో డ్రైవర్.. న్యాయం కోసం ఇంకెంత ఖర్చు పెట్టాలోననే ఆవేదనలో ఉన్నాడు.

–ఇది ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఘటన మాత్రమే. ఇలాంటి బాధితులు రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లోనే ఉంటారు. భూములను కబ్జా చేసే భూ బకాసురులను ఎదుర్కోలేక.. డబ్బు, అధికార మదంతో విర్రవీగే వారిని తట్టుకోలేక న్యాయాన్ని మరిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజు వారి కూలి పోతుందని సమయం తీయలేక, పేదరికంతో డబ్బులు ఖర్చుపెట్టలేక న్యాయస్థానాల్లో పోరాడలేని స్థితి వచ్చింది. దీంతో నిరుపేదలు, నిస్సహాయులు, అభాగ్యులకు కోర్టుల్లో పోరాటం అంటే ఖరీదైన వ్యవహారంగా మారింది. సంవత్సరాల తరబడి సాగే విచారణలు, కోర్టు ఫీజులు ఇలా అనేక అంశాలు మోయలేని భారంగా మారుతున్నాయి. ఇంత ఖర్చును భరించి న్యాయం పొందాలంటే నిరుపేదలు, సామాన్యులతో సాధ్యం కావడం లేదు.

### ప్రధాన నగరాల్లో ఫీజులు లక్షల్లోనే..

అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నది. అయితే ఆర్థిక అసమానతలు, కులవివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరం అందడం లేదని చరిత్ర చెబుతున్న వాస్తవం. కోర్టుల్లో విచారణకు దేశంలోని ప్రధాన నగరాల్లో న్యాయవాదులకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించాల్సి వస్తున్నది. ప్రముఖ లాయర్లు రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారని గతంలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసిన కిరణ్ రిజిజు అభిప్రాయపడ్డారు. ఈ ఫీజును సామాన్య ప్రజలు, పేదలు ఎలా చెల్లించగలుగుతారని ఆందోళన వ్యక్తం చేశారు. పేరొందిన న్యాయవాదులు అధిక ఫీజులు తీసుకుంటే.. దేశంలో పేదలు, అణగారిన వర్గాలకు న్యాయం అందుబాటులో లేకుండా పోతుందని ఆవేదన చెందారు. సాధారణ ప్రజలు భరించలేని విధంగా కొందరు న్యాయవాదులు ఫీజు వసూలు చేస్తున్నారని చెప్పారు. సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉండాలంటే న్యాయవాదుల ఫీజులు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ప్రస్తుతం ప్రధాన నగరాల్లో ప్రత్యేకంగా 'లా ఫిమ్స్' ఏర్పాటు చేస్తున్నారు. న్యాయవాద వృత్తిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారు. దీనిపై రిటైర్డ్ జస్టిస్ ఎన్వీ రమణ ఓ ప్రోగ్రామ్ లో స్పందించారు. లాయర్లకు కొత్త కంపెనీలు అవకాశాలు కల్పిస్తున్నాయని, లా కంపెనీలు రావడం వల్ల యువకులు ఈ ప్రొఫెషన్‌లోకి వస్తున్నారని అన్నారు. కానీ దీని వల్ల సామాన్యులకు న్యాయం దూరం అవుతోందని, వాళ్లు ఆ కార్పొరేట్ ఫీజులు భరించలేరని పేర్కొన్నారు.

### సరైన అవగాహన లేక..

న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందడం ప్రస్తుతం ఖరీదైన వ్యవహారంగా మారింది. కోర్టు రుసుము, న్యాయవాది ఫీజు, ఇతర ఖర్చులను భరించాల్సి ఉంటుంది. దీంతో తనకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాల ద్వారా పరిష్కారం పొందడం పేద ప్రజలకు సాధ్యం కావడం లేదు. దేశ జనాభాలో అధిక శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారు. అంతేకాకుండా వారికి కోర్టు విధానాలపై సరైన అవగాహన ఉండడం లేదు. కోర్టులు, కేసులు అనగానే భయాందోళనకు గురికావాల్సిన స్థితి. దీంతో న్యాయం అందని ద్రాక్షలా మారింది. న్యాయం ఆలస్యం కావడం కూడా ఒక శిక్షేనని గుర్తించాల్సిన అవసరముంది. పెద్దలకు ఒక సమస్య చిన్నగానే కనిపించినా.. అది పేదలకు పెద్ద సమస్యేననే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది.

### 'ఉచితం'పై మరించ ప్రచారం అవసరం..

లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది. దీని కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుంది. అయితే దీనిపై సామాన్య ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన ఉండడం లేదు. పరిమితి లోపు వార్షికాదాయం ఉన్న వారు ఈ సంస్థ ద్వారా కిందిస్థాయి కోర్టు నుంచీ సుప్రీం కోర్టు వరకు తమ కేసులు వాదించుకోవడానికి ఉచితంగా న్యాయ సహాయం పొందే వీలుంది. మహిళలు తమ వార్షికాదాయంతో సంబంధం లేకుండా ఎవరైనా సరే ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు. ఇక్కడ దరఖాస్తు చేసుకుంటే.. అన్ని పరిశీలించాక.. సంస్థ కేసును వాదించడానికి ఒక లాయర్ ను నియమిస్తుంది కోర్టు ఫీజులు, సాక్ష్యులకు సంబంధించిన వ్యయాలు, ఆ కేసుకు సంబంధించి మరే ఇతరత్రా సమంజసమైన ఖర్చులు భరిస్తుంది. అప్పీలు మెమో, అభ్యర్థనలు, కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల అనువాదం, అచ్చువేయడం తదితర పనులకు సాయం చేస్తుంది. కేసు విచారణకు సంబంధించి అవసరమైన ఇతర కేసులకు సంబంధించి తీర్పుల కాపీలు, ఉత్తర్వులు, సాక్ష్యాలకు సంబంధించి నోట్స్ ఇతరత్రా పత్రాలను సిద్ధం చేసి సమకూర్చి పెడుతుంది. ఉచిత న్యాయ సేవలు పొందాలనుకునేవారు తమ కేసు ఏ కోర్టు పరిధిలోకి వస్తుందో తెలుసుకుని అక్కడి న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాల్సి ఉంటుంది. ఆన్ లైన్ లోనూ దరఖాస్తు చేసుకునే వీలుంది.

-ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464

# భవిష్యత్ ప్రణాళిక ఆవశ్యం !

(ఆధ్యాత్మిక చింతన )

జీవితంలో ప్రణాళిక అవసరం. ప్రణాళికాబద్ధంగా జీవితాన్ని విభజించుకుని సాగాలి. ఈ క్రమంలో భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలా మందికి ఉండదు. ఎందుకంటే మనం వర్తమానానికి బందీలం. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించే దానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి.సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం` మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పు పెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!



# తిరుచానూరులో వరలక్ష్మీ వ్రతం

**తిరుపతి :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహణకు టీటీడీ ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 16 న శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరపనుంది. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. వరలక్ష్మీ వ్రతం రోజు తెల్లవారుజామున మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించనున్న అర్చకులు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయంలోని ఆస్థాన మండపంలో వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరపనున్నారు. ఈమేరకు వ్రతం నిర్వహణ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక వడ టిటిడి అందజేయనుంది.



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుం నగర్‌లోని శ్రీ సాయి విద్యా నికేతన్ హైస్కూల్‌లో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సంస్థ సంయుక్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నిరుపేదలు ఎక్కువగా నివసించే జగద్గిరిగుట్ట వంటి ప్రాంతాలలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరిన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ రాజేంద్రప్రసాద్, లయన్ ఎస్.ఎన్ రెడ్డి, సిద్దారెడ్డి, వినోద్ జాదవ్, రామ్ కుమార్ దేవత, ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు, ప్రిన్సిపాల్ శోభారాణి, మల్లారెడ్డి ఆస్పత్రి వైద్యుల బృందం వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- దళిత ప్రజాసంఘాల డిమాండ్

**కోడంగల్ ఆగస్టు 10 (నినాదం న్యూస్)**



రైతు రుణమాఫీ అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలనీ శనివారం దళిత ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు .2018 డిసెంబర్12 లోపు రెన్యువల్ చేసిన వారికి మాత్రమే రుణమాఫీ చేయడం వంటి నిబంధనల తో చాలామంది రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నిబంధనలు ప్రకారం కూడా చాలా మంది రైతులకు రుణమాఫీ అందలేదని, కొందరు రైతులకు మాత్రమే రుణమాఫీ జరగడం విడ్డూరం అని, ఈవిషయంలో రైతులు బ్యాంకు అధికారులను గాని వ్యవసాయ అధికారులను గాని అడిగినప్పుడు సరైన సమాధానం ఇవ్వడం లేదని ఇది రైతులను వంచించడమేనన్నారు. రైతులందరికీ రైతురుణమాఫీ అందించాలనీ, లేకపోతే ఈనెల 12న వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య, నాయకులు చిన్నయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు కే లక్ష్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎల్ లక్ష్మణ్, కళాకారుల సంఘం బాలు, బలరాం, బీసీ సంఘం నాయకులు చామన్న, చిన్నయ్య, చందు, జన చైతన్య సంఘం నాయకులు అనంతయ్య, రైతులు నర్సయ్య, రామయ్య, కృష్ణయ్య, ఆనందం, రాజు నాయక్, సోమ్లా నాయక్, ఆర్యా నాయక్, ఎల్లయ్య, మల్లయ్య, రాములు, లాలయ్య, అంబరప్ప, తుక్యానాయక్, పకీరయ్య, అంజలయ్య, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య శిబిరం

- వెల్సన్ ఫౌండేషన్, భాస్కర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహణ



**చేవెళ్ల ఆగస్టు 10 (నినాదం న్యూస్ ):**

చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం చందన వెల్లి గ్రామంలో వెల్సన్ ఫౌండేషన్, భాస్కర్ హాస్పిటల్ శ్రీ బాలాజీ దంత వైద్య శాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. ఈ ఉష్త వైద్య సదుపాయాన్ని గ్రామంలోని యువకులు పెద్దలు వృద్ధులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి మాట్లాడుతూ భాస్కర్ హాస్పిటల్ గత ఎన్ని సంవత్సరాలుగా రోగులకు ఉచిత వైద్య సదుపాయాన్ని బస్సు సౌకర్యాలు కల్పిస్తుందని, చుట్టుపక్కల గ్రామస్తులు ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సెల్ఫోన్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ సురేఖ మాట్లాడడం ప్రజలందరికీ బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గ్రామ ప్రజలకు వివిధ రకాలైన వైద్య పరీక్షలు అంటీ దంతా ఇలా సాధారణ మానసిక, చిన్న పిల్లలకు సంబంధించిన వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని దాదాపుగా 100 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని మందులు, ఇంజక్షన్లు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య రమేష్ భాస్కర్ హాస్పిటల్స్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు

- డిప్యూటీ మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం న్యూస్)**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వివేకానంద్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మీయ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డిలను ధనరాజ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారందరూ ధనరాజ్ యాదవ్‌కు శాలువాలు కప్పి పుష్పగుర్చాలని పించి కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆత్మీయులు అభిమానులందరూ ధనరాజు యాదవ్ రంగ కాలంలో మరిన్ని ఉన్నత పదవులు సాధించి ప్రజాసేవలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, అభిమానులు, యువ నాయకులు, కార్పొరేటర్లు, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు,శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, అభిమానులు సీనియర్ నాయకులు నాచారం మురళి యాదవ్, నాయకులు బొబ్బా శ్రీనివాస్,మేకల మధుసూదన్, ఆనంద్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కృషి

### భూగర్భ డ్రైనేజీ పనులు ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన ఎంపి ఈటల రాజేందర్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సర్వతో అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కైలాష్ హిల్స్ కాలనీలో రూ 29.60 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కేపీ వివేకానందు, డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగి తో కలిసి పార్లమెంట్ సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరై శనివారం నాడు పనులు ప్రారంభించారు. కాలనీ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నేతలతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కావలసిన నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరు చేయించి అభివృద్ధికి సహకరిస్తామన్నారు. పాలకులు ప్రజలకు సేవకులుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై సంబంధించిన జిహెచ్ఎంసి అధికారులతో ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే కెపి వివేకానందులు సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించి ప్రజోపయోగ అభివృద్ధి పనులు చేశామన్నారు. అవసరమైన చోట కావలసిన అభివృద్ధి పనులకు రానున్న కాలంలో పూర్తి చేయుటకు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంపూర్ణ అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భరత్ సింహా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, శ్రీనివాస్ యాదవ్, మక్సుద్, అజయ్ ప్రసాద్ గుప్తా, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

**రావుల శేషగిరి ఆతిథ్యం స్వీకరించిన ఎంపి**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రత్యేక ఆహ్వానం మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కార్పొరేటర్ నివాసానికి వెళ్లారు. కొద్ది సేపు కార్పొరేటర్ కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి ఆదిత్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్, కార్యదర్శి భరత్ సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, సతీష్, పులి బలరాం, సింగారం మల్లేష్, భరత్, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, దుబాయ్ వెంకటేష్, యాదిరెడ్డి, రామాచారి, వాసు, హేమంత్‌రెడ్డి, సాయి రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, సుమన్, అనీల్, రామారావు, మహేష్, కార్తీక్, రావుల శేషగిరి కుటుంబ సభ్యులు నాయకులు హాజరైనారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 నినాదం న్యూస్**



నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు, 23వ వార్డులలో గల పార్కులలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ లతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడ కు మొక్కలే ఆధారమని, సకాలంలో వర్షాలు కురిసేందుకు చెట్లు దోహద పడతాయని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కుల అభివృద్ధితో పాటు ప్రజలకు ఉపయోగ పడే వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. పార్కుల్లో యోగ బెడ్స్ ను, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ తెలిపారు. వార్డులవారీగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 23వ వార్డు చిన్నారులతో పార్క్‌లో మీకు ఎలాంటి ఆట వస్తువులు కావాలని పిల్లలతో ముచ్చటించారు. మున్సిపల్ సిబ్బంది, డిఆర్డిఏ, ఆర్పిలతో మాట్లాడి వారికి ఉన్న సమస్య లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు, రామస్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు

### - బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల అవగాహన ర్యాలీ

**కాప్రా, ఆగస్టు 10 : నినాదం న్యూస్**



మెరుగైన సేవలు అందించేందుకే అతి తక్కువ ధరలతో బిఎస్ఎన్ఎల్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ ఏరియా–1 ఏజీఎం ఎ.బాలకృష్ణ అన్నారు. బిఎస్ఎన్ఎల్ సేవలపై ఉద్యోగులు నిర్వహించిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. టెలికాం రంగంలో ప్రైవేటు సంస్థల కంటే బిఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలను అందజేస్తుందన్నారు. ప్రైవేట్ సంస్థలు ప్లాన్లరేట్లను భారీగా పెంచినప్పటికీ, బిఎస్ఎన్ఎల్ పాత రేట్లని కొనసాగిస్తుందన్నారు. ఇటీవల నెల రోజుల్లో 2.31 లక్షల మంది బిఎస్ఎన్ఎల్ సేవలను కొత్తగా పొందారని ఆయన వెల్లడించారు. దీంతో మొబైల్ సేవలతో పాటు ఫైబర్ నెట్వర్క్‌లో బిఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తృతపరిచామన్నారు. ఇక ఇంటింటికి ఫైబర్ నెట్వర్క్ 20 ప్లాన్లతో ఇంటర్నెట్ సౌకర్యాలను కల్పిస్తున్నామ న్నారు. ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆత్మ నిర్బర్ భారత్‌లో భాగంగా బిఎస్ఎన్ఎల్ సరికొత్త పరిజ్ఞానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించ డమే లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి రాధిక చౌరస్తా, ఏ.ఎస్.రావు నగర్ మీదుగా తిరిగి ఈసీఐఎల్ వరకు ప్రదర్శన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఏజీఎం ఏ ఎన్ వి ఏ ప్రభాకర్ రావు, ఎస్‌డిఈ శ్రీకృష్ణ, బిఎస్ఎన్ఎల్ అధికారులు కే రాజేశ్వరరావు, చంద్రశేఖర్, రఘునందన్, సంతోష్ బాబు, రాకేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలు

**మహేశ్వరం, ఆగస్టు 10 (నినాదం న్యూస్)**



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ పోచమ్మ ఆలయం గ్రౌండ్ పరిధిలోని ఈనెల 6న ప్రారంభించిన పలు పూజా కార్యక్రమాల్లో భాగంగా శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట ఆలయంలో శనివారం నూతనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కీర్తిశేషులు ఆలయం వ్యవస్థాపకులు ఎరుకల కృష్ణ గౌడ్ అను సారంగా, శనివారం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ గురూజీ, బ్రహ్మత్వంలో పూజ కార్యక్రమం బృందం భాస్కర్ భాట్లరావు శర్మ అత్యంత వైభవంగా మహోత్సవం ముఖ్య అతిథిగా హాజరైన ఆలయ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ మాజీ ధర్మకర్త చేగొని మల్లేష్ గౌడ్, గోపాల్ ముదిరాజ్ గౌడ్, గ్యారాల శ్రీకాంత్ గౌడ్, జగదీష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, రమేష్ రెడ్డి, రఘు గౌడ్, శివ గౌడ్,చందు యాదవ్, బత్తుల శ్రీనివాస్ రెడ్డి, కురుమ మల్లేష్ భక్తులు వేదా పండితుల సిబ్బంది భారీ భద్రత సరూర్ నగర్ సిఐ సైదిరెడ్డి, ఎస్సై కిషన్, రంగయ్య, మహిళ పోలీసుల సిబ్బంది బలగాలతో పెద్దలు ప్రజా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బంధువులు మిత్రులు కుటుంబ సభ్యులు స్నేహితులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా భూ సదస్సులు జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య పిలుపు

**కొడంగల్, 10 ఆగస్టు (నినాదం న్యూస్)**

అభివృద్ధి పేరుతో కొడంగల్ నియోజకవర్గంలో రైతులు,పేదల భూములు లాక్కోవడాన్ని వెంటనే ఆపాలని,ధరణి పోర్టల్‌తో బాధపడుతున్న రైతులు పేదల భూ సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో 2024 ఆగస్టు13న నిర్వహించబోయే జిల్లా భూ సదస్సులు జయప్రదం చెయ్యాలని శనివారం కొడంగల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో భూ సదస్సు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్,ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ జిల్లా అధ్యక్షులు కె.చంద్రయ్య, అంబేద్కర్ తాలూకా అధ్యక్షులు యు.రమేష్ బాబు మాట్లాడుతూ...ఫార్మ కంపెనీ పేరుతో హకింపేట్, లగచర్ల,పోలేపల్లి,పులిచర్ల తాండ,రోటిబండా తాండ కొడంగల్ మండలం, ఎర్రన్ పల్లి గ్రామంలో 74 ఎకరాలు మెడికల్, నర్సింగ్ కాలేజ్ నిర్మాణం పేరుతో పేదల భూములు సేకరించడం జరిగిందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో 1154 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి అన్యాక్రాంతమైందనీ అధికార యంత్రాంగం అట్టి భూముల జోలికి పోకుండా పేదల,సన్న,చిన్న కారు రైతులకు అన్యాయం చేస్తుందన్నారు.దాంతో పాటు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అసైన్డ్ భూములలో సాగులో ఉన్న సాగుదారులకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలని, ధరణి పోర్టల్ వల్ల ఏర్పడిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు.. భవిష్యత్తులో పేదల భూ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలకు సన్నద్ధం కావడానికి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కళాకారులు సంఘం నాయకులు కొత్తూరు బలరాం,అనంతయ్య, రామప్ప, అంజిలప్ప, రాజు, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపిన, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 10 (నినాదం న్యూస్):**

బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశుపాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును ఆయన నివాసంలో శిశుపాల్ కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ కుమార్, మాజీ మంత్రి రావుల చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాజేష్ నాయక్, దిలీప్ రెడ్డి, భరత్ గౌడ్, శ్రీకాంత్, కార్తీక్, తేజ, నందు, పండు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ప్రతిష్టాపన మహోత్సవం





**కాప్రా /జవహర్ నగర్, ఆగస్టు 10: నినాదం న్యూస్**

వహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ కేఎన్ఆర్ కాలనీలో వైభవంగా పోచమ్మ వారి కలశ పూజ, పోచమ్మ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. శనివారం కారింగుల నర్సింగరావు నగర్‌లో ఉదయం 10 గంటలకు అమ్మవారి కలశపూజ జలాభిషేకానికి అంకురార్పణ జరిగింది. ఈ కార్యక్రమానికి కేఎన్ఆర్ కాలనీ వాసులతోపాటు చుట్టుపక్కల కాలనీల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు, కెఎన్ఆర్ కాలనీ కమిటీ సభ్యులచే గణపతి హోమం నిర్వహించారు. అనంతరం పోచమ్మ వారి విగ్రహాన్ని ఊరేగింపుగా కాలనీ పరిసర ప్రాంతాలు పొలిమేర వరకు తీసుకెళ్లారు. అనంతరం డప్పు సప్పులతో వాయిద్యాలతో శివశక్తుల విన్యాసాలతో అమ్మవారిని సాదరంగా ప్రతిష్టాపన స్థలానికి ఆహ్వానించారు. అమ్మవారికి దారి పొడుగునా జలాభిషేకం నిర్వహించుకుంటూ శివసత్తుల పూనకాలతో డప్పు వాయిద్యాలతో సాదరంగా ఆహ్వానించారు. తదనంతరం అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ నగర్ కాలనీవాసులు పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజాదికాలు పూజా ద్రవ్యాలు సమర్పించారు. మొదటగా గణపతి హోమంతో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. గణపతి హోమంలో కేఎన్ఆర్ కాలనీ కమిటీ సభ్యులు కాలనీవాసులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు కాలనీ అధ్యక్షుడు బాసెట్టి వీరేష్, ఉపాధ్యక్షుడు పందిరి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు కందుల శంకర్, నంగునూరు అశోక్ గుప్తా, కోశాధికారి కూటికంటి వెంకటేశ్వర్లు, సెక్రటరీ చిలుపూరి రాము, రాజు గౌడ్, ఉచ్చంతల రాములు, దుంపల రాములు, మోహన్, చంద్రమౌళి, ధూపం బసవరాజు, కోటేష్, సంద్రి గోపాల్, జమ్మయ్య, పట్నాల చంద్రశేఖర్, నరసింహ, యూత్ సభ్యులు కందుల విజయ్, జాను సాయి, కర్ణాకర్, చిలుపూరి సాయి, సజ్జు, మహిళా భక్తులు, పండల మహేశ్వరి, అండాలు, యాకమ్మ, శ్యామల, పద్మ, పద్మశ్రీ, హేమలత, షర్మిల, మంజుల, స్వరూప, నంగునూరు పద్మ, అరుణ, కై రునిసా, సంధ్య, తదితర మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో సిపిఐ కౌన్సిల్ సమావేశం




**శంషాబాద్, 10 ఆగస్టు (నినాదం న్యూస్)**

సిపిఐ రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శనివారం శంషాబాద్ కేంద్రంలో నిర్వహించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంషాబాద్‌లో సిపిఐ మీటింగ్‌కు హాజరు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ జాతీయ నాయకులు అజిత్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి, నర్రగిరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామేశ్వర సోమయాజులుకు కన్నీటి వీడ్కోలు

**మహేశ్వరం, ఆగస్టు 10 (నినాదం న్యూస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26 వ డివిజన్ అల్మాస్ గూడ మధురా నగర్ కాలనీ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రెటరీ ఆదిత్య శర్మ పిత్రు యోగం కామేశ్వర సోమయాజులు (88) కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, పార్టీ శ్రేణులు స్థానిక నాయకులు కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నేనున్నానని భరోసా కల్పిస్తూ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.





## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం ఆగస్టు 10,( నినాదం న్యూస్):**
కోయచలక గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. శనివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధ పాలెం మండలం కోయచిలక గ్రామంలో మేళ్లచెరువు కళావతి రూ. 32,000, గుంటి శ్రీలత రూ.16,5000, మద్దాల భారతమ్మ రూ.17500, రఘుపతి సైదమ్మ రూ.22,500, బోరిగొర్ల సత్యనారాయణ రూ.15000, బలుసుపాటి శేషయ్య రూ.18000, మాదంశెట్టి జస్వంత్ రూ.19000, గుంటి మంగమ్మ రూ.15000 పైన పేర్కొన్న వారికి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి మలీదు జగన్, ఎండపల్లి సత్యం, భూక్య లాలు, భీమ, కోయచలక గ్రామ మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు, మేళ్లచెరువు రాంప్రసాద్, చెరుకూరి ముత్తయ్య మాదంశెట్టి సీతారాములు, చెరుకూరి కృష్ణారావు, అమరం అప్పారావు, బలుసుపాటి శేషయ్య, బలుసుపార్టీ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా మాక్ ఎలక్షన్స్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 11(నినాదం న్యూస్)**
పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికై మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని ఎన్నికల ప్రక్రియను అనుభవించారు. ఈ మాక్ ఎన్నికల ద్వారా విద్యార్థులు ఓటర్‌గా మారడం, అభ్యర్థులు ఎలా ప్రచారం చేస్తారు, ఎన్నికల రోజు పోలింగ్ ఎలా నిర్వహిస్తారు అనే అంశాలను సాంఘిక ప్రక్రియగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ తమ అభ్యర్థులకు ఓటు వేసి విజేతను నిర్ణయించారు. ఈ మాక్ ఎన్నికలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో నాయకత్వగుణాలు, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యం పై అవగాహన కలుగుతుంది అని డైరెక్టర్ శ్రీ విద్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎంఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రిన్సిపల్ నీరజ, డీన్ సైదులు బాబు, పీఈటి కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకి అండగా ఉంటాం

- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**ఖమ్మం ఆగస్టు 10,(నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకి పార్టీ అండగా ఉంటుం దని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేమల్లె రమేష్ తండ్రి రాములు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి పరామర్శించారు. వారికి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంటెముక్కల నాగేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్, సిహెచ్ శ్రీనివాస్, పి రామారావు, దానయ్య, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లేష్ బ్రదర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



**చేవెళ్ల ఆగస్టు 10 (నినాదం న్యూస్):-**
చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు గుత్తి మల్లేష్ బ్రదర్స్ ఆధ్వర్యంలో చేవెళ్ల బీసీ వసతి గృహం విద్యార్థులతో కలసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా బీసీ వసతి గృహం విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. అదేవిధంగా చేవెళ్ల పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుత్తి మల్లేష్ మాట్లాడుతూ పిలిస్తే పలికే నాయకునిగా పేరు తెచ్చుకున్న చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయన ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించి ప్రజలకు సేవలు అందేంచేలా భగవంతుడు ఆయనకు శక్తి ప్రసాదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ కేంద్ర మంత్రి శివ శంకర్ జయంతి

**మహేశ్వరం, ఆగస్టు 10 (నినాదం న్యూస్)**
మాజీ కేంద్ర మంత్రి పి.శివశంకర్ 95వ జయంతి సందర్భంగా లాలపేట మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం సలహాదారులు జి.పాండురాంగం, అధ్యక్షుడు చిలుక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మీసాల శ్రీనివాస్, రాష్ట్ర మున్నూరు కాపు యువక మండలి అధ్యక్షుడు కె.రాకేష్, ప్రధాన కార్యదర్శి యస్.పి.క్రాంతి కుమార్, సభ్యులు తోట కార్తీక్ చక్రవర్తి, ఆకుల ఉదయ్, సి.అభిలాష్, లాలపేట సంఘం ప్రతినిధులు ఏం.ప్రమోద్, సి.రాజు, పి.ముత్యాలు, ఏస్.వెంకట్ రావు, మోహన్ రావు, కృష్ణా స్వామి, సంతోష్, పరమేష్ ఇతర సభ్యులు పాల్గొని శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి శివశంకర్ చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. అనంతరం స్థానిక విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందచేశారు.



### హైడ్రా కూల్చివేతలు జరుగుపుతుండగానే..

స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

సర్వే నంబర్ 79లో 60 గజాల ఓపెన్ ప్లాట్ విక్రయిస్తున్న వైనం

# యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలు చెరువులు కుంటలు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ స్థలాలను కాపాడుటకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైడ్రా ఒకవైపు కూల్చివేతలు చేపడుతుండ గానే గాజులరామారం డివిజన్‌లో యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాల ఆక్రమించుకొని ప్లాట్లుగా విభజించి అమాయక ప్రజలకు అంట కడుతున్నారు. గాజులరామారం డివిజన్ సర్వే నెంబర్ 342, 329లో గత మూడు రోజుల క్రితం హైడ్రా ఆధ్వర్యంలో సుమారు 52 అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రభుత్వము కట్టుదిట్టమైన చర్యలు చేపట్టుటకు హైడ్రా సంస్థలు ఏర్పాటు చేసినా భూ కబ్జాదారులు పట్టించుకోకుండా యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి అమాయకులకు అంటగట్టి లక్షల గడిస్తున్నారు. గాజులరామారం డివిజన్ మెకానిక్ కూడా పెద్ద బజార్ కొండ పోచమ్మ దేవాలయం వెనుక భాగం సర్వే నబర్ 79లో కొందరు కబ్జాదారులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చదును చేసి 60 గజాల చొప్పున ప్లాట్లుగా విభజించి ఒక్కో ప్లాటును రూ.10 లక్షల చొప్పున విక్రయిస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూ కబ్జాదారులకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడమే కబ్జాల పర్వం కొనసాగుటకు కారణమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించవలసిన అధికారుల తీరు కంచె చేను మేసిన చందంగా ఉన్నదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పారిశ్రామిక వాడకు చెందిన ఈ స్థలాలను అప్పనంగా అక్రమార్కులు ఆక్రమించుకుంటున్న తమకేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



## ఏఈగా రైతు కొడుకు

- గంగారం తండా అశోక్ కుమార్‌ను అభినందించిన గ్రామస్తులు





**కారేపల్లి, ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండలం, గంగారం తండాకు చెందిన రైతు నూనావత్ మోతిలాల్ కుమారుడు అశోక్ కుమార్ ఏఈగా ఎంపిక అయ్యాడు. రాష్ట్ర ప్రభు త్వం టీఎస్పీఎస్సీ పరిధిలో ప్రకటించిన ఏఈ పం చాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సెక్షన్‌లో విడుదల చేసిన ఫలితాల్లో ఏఈగా నియా మకం పొందారు. పేద రైతు కుటుంబంలో జన్మిం చిన యువకుడు అనునిత్యం శ్రమించి ఉద్యోగం సాధిం చడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఆల్రెడీ ఈ యువకుడు ప్రాజెక్ట్ సైంటిస్ట్ ఇన్ నేషనల్ ఇన్స్టి ట్యూ ట్ ఆఫ్ ఓకేన్ టెక్నాలజీలో పని చేస్తు న్నాడు. చిన్నతనం నుంచి తండ్రి చెప్పిన బాటలో నడుస్తూ చదువులో సైతం కష్టపడి ఈ స్థాయికి ఎదగడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా

## పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు



**చేవెళ్ల ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
పి ఎస్ ఎస్ చైర్మన్ దేవర వెంకట రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటుకు గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ లు రూ.45 వేలు విరాళం అందించారు. చేవెళ్ల ప్రాథమిక పాఠశాల ఆవరణం లో నిత్యం యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషా సార్ ప్రజా ప్రతినిధులకు దృష్టికి తీసుకురావడంతో చేవెళ్ల పిఏసి ఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల వాస్తవ్యులు గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకొచ్చారు. సొసైటీ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ చేతుల మీదగా ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషాకు రూ.45000 చెక్కును అందజేశారు. విద్యాలయాలు దేవాయాలుగా కొలవాల్సిన పాఠశాలలను అసాంఘిక కార్యకలాపాలకు వాడుకుంటున్నారని, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు దాతలు శ్రీకాంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధ్యల శ్రీనివాస్, గుడిపల్లి వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నా భర్తను నాకు అప్పగించండి

- పెళ్లయిన 6 నెలలకి ఎడబాటు
- అదనపు కట్నం కోసం ఫోన్లో బెదిరింపులు
- పోలీసులు కౌన్సిలింగ్ పేరుతో కాలయాపన



**ఖమ్మం, ఆగస్టు 10, (నినాదం న్యూస్):**
పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని 6 నెలలకి పరారీలో ఉంటూ అదనపుకట్నం కోసం ఫోన్లో వేధిస్తున్న నా భర్తను నాకు అప్పగించమని ఓ మహిళ తన ఆవేదనను విలేకరుల ముందు వెల్ల బుచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాట్లాడారు. 'మాది కరీంనగర్ జిల్లా, మాను కొండూరు మండలం, అన్నారం గ్రామానికి చెందిన పూదరి నాగేశ్వరరావు కూతురును నన్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, జడలచింత గ్రామానికి చెందిన కళ్లెం నరసింహా రావు కుమారుడు కళ్లెం సునీల్‌తో డిసెంబర్ 8, 2023న కుల పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. పెళ్లయిన నెల రోజుల నుండి అదనపు కట్నం కోసం వేధింపులు మొదలుపెట్టి ఇతర మహి ళతో అక్రమ సంబంధం పెట్టుకుని 6 నెలలకే బయటకు వెళ్లిపోయి ఫోన్లో బెదిరింపులకు పాల్పడు తున్నాడని' ఆరోపించింది. పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కౌన్సిలింగ్ పేరుతో తిప్పుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేసింది. 'మా వివాహం ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో జరిగిందని, నా భర్త కూడా ఖమ్మంలోనే ఉంటున్నాడని ఆరోపించింది. జిల్లా అధికారులు స్పందించి నా భర్తను నాకు అప్ప గించి న్యాయం చేయాలని' వేడుకుంది. ఈ సమావేశంలో తల్లి పూదరి రమ, మేనమామ గాలి రాము, మేనత్త గాలి రేవతి, పెదనాన్న కోసూరి వీరబాబు, అన్నయ్య మరీదు గోపి పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ సమ్మక్కకు సన్మానం



**ఆళ్లపల్లి, ఆగస్టు 10 నినాదం న్యూస్**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో గత 13 సంవత్సరా లుగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల అభిమానం చూరగొన్న సమ్మక్క బదిలీపై పెనుగడపకు బదిలీ కాగా శనివారం 108 సిబ్బంది ఆధ్వర్యంలో సమ్మక్క రఘుపతి దంపతులను ఘనంగా పట్టు శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా 108 పైలట్ పరమ సునీల్ మాట్లాడుతూ... గత 13 సంవత్సరాలుగా మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు విశేష సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న సమ్మక్క సిస్టర్ ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లడం బాధాకరమని అన్నారు. ఆమె సేవలను మండల ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్లపల్లి మండలంలో అత్యవసర సేవలందించేందుకు 24 గంటలు ఆమె పని చేశారని అందుకే మండల ప్రజలకు ఒక ప్రభుత్వ ఉద్యోగిగా కాకుండా కుటుంబ సభ్యురాలుగా భావిస్తున్నారని అన్నారు ఆమె, ఏ ప్రాంతంలో పనిచేసిన అంకిత భావంతో పని చేస్తారని ఈ సందర్భంగా కొనియాడారు. ఏదైనాప్పటికీ 13 సంవత్సరా లుగా మండల ప్రజలతో మమేకమై వృత్తి ధర్మాన్ని అంకితభావంతొ పనిచేసిన సమ్మక్క సిస్టర్ ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. ఆమె చేసిన సేవలకు మండల ప్రజలు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమన్నారు. తదనంతరం 108 సిబ్బంది 24 గంటలు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు చేస్తున్న సేవలు అమోఘమని సమ్మక్క చిరుకానుకగా వారిని కూడా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 108 సిబ్బంది పైలెట్ శ్రీ హర్ష, ఈఎంటి భాగ్యమ్మ,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఈ భూమాత మరో ధరణి కారాదు

కొత్త ఆర్ఓఆర్ చట్టం ముసాయిదాలిలో కొన్ని మార్పులు చేర్పులు అవసరం

- హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 10(నినాదం న్యూస్)**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణ, సమస్యల సాధనకు ధరణి పోర్టల్ ప్రవేశ పెట్టగా అది అస్తవ్యస్తంగా తయారైం దని, దీని స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా 2024 (భూమాత)ను తీసుకొచ్చిందని, దీనిపై సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలోని అన్ని జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని హైకోర్ట్ అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. శనివారం హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆయన మాట్లాడారు. మొత్తం 16 రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలన చేసి ఈ ముసాయిదా చట్టాన్ని రూపొందించడం జరిగిందని, దీనిపై తమ ప్రభుత్వం చేపట్టటం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రస్తుత కొత్త ముసాయిదా చట్టంలో సుమారు నాలుగు నుంచి ఐదు మార్పులు చేర్పుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా కాస్తు దారుడు పేరు గల కాలంను కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా దరఖాస్తుదారులకు ఆన్లైన్ తోపాటు ఆఫ్ లైన్ విధానానికి కూడా అవకాశం కల్పించాలన్నారు. అలాగే అప్పిలు అధికారిగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి, రిటైర్డ్ న్యాయమూర్తి, సభ్యులుగా రెవిన్యూ ఉద్యోగులను, రాష్ట్రస్థాయి ట్రిబ్యునల్‌లో రిటైర్డ్ జడ్జికు అధికారిక నిర్మించాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారానికి విధించిన మూడు నెలల సమయంతో పాటు నాలుగు వాయిదాలు పెట్టడంతో పాటు ఆ పరిష్కారానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయ వాది షేక్. నజిమా అధ్యక్షతన జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు శీలం పాపారావు, కేవీ. కృష్ణారావు, న్యాయవాదులు లివంజాకు లక్ష్మీనారాయణ, లతీఫ్, పాటిబండ్ల సంజయ్, కె.మన్మధ రావు, ఉదయ భాస్కర్, ఎన్.వేంకటేశ్వర్లు, వీరన్న నాయక్, వివిధ సంఘాల నాయకులు బాణోతు బద్రు నాయక్, షేక్ అబ్దుల్ రెహమాన్, పుల్లారి నాగయ్య, భుఖ్య ఉపేంద్ర బాయి, గరిదేపల్లి సత్యనారాయణ, దేవుళ్ళ నాగేశ్వరావు, రవీంద్ర నాయక్, బో డా వీరన్న, స్పందన, జ్యోతి, పార్వతి, శ్రీను, భుక్యా కృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# యువత సమస్య పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

**రాజకీయ పార్టీలకు అతీతంగా లైవ్ జాతి సంస్థ పనిచేస్తుంది : బాలు నాయక్**

**జనాభా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలి**

**కారేపల్లిలో లంబాడీల ఐక్యవేదిక "లైవ్" కార్యకర్తల సమావేశం**



**కారేపల్లి, ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
గిరిజన తండాలలో సమస్య ఏమైనా పరిష్కారమే లక్ష్యంగా యువత ముందుండాలని, రాష్ట్ర ప్రభుత్వం బంజారాలను గుర్తించి తండాల రెవెన్యూ పంచాయతీల లో బంజారా భవన్‌ను ఏర్పాటు చేయాలని భద్రాద్రి జోన ల్ ఇన్చార్జి బాలు నాయక్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని సీతారామ హోటల్లో శనివారం లంబాడీల ఐక్యవేదిక "లైవ్" ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త (చీఫ్ కో ఆర్డినేటర్) రమేష్ జాదవ్ గుగులోత్ ఆదేశానుసారం మండల యూత్ వింగ్ ఇన్చార్జి బానోత్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి భద్రాద్రి జోనల్ (మహబూ బాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాల ఇంచార్జి బాలు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లంబాడిల ఐక్యవేదిక భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాలు నాయక్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా లంబాడీల ఐక్యవేదిక పనిచేస్తుందన్నారు. జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాల న్నారు. ఖమ్మం జిల్లాలో అత్యధికముగా గిరిజనులు ఉండడం వలన గిరిజన లంబాడి బిడ్డలంతా ఐక్యమత్యంగా ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. లంబాడి బంజారా భాషను రాష్ట్ర భాషగా గుర్తించాలని, దేశంలోనే లంబాడి భాషకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు. లంబాడీలు జరుపుకునే గోర్ ధర్మ పండగలైనా సేవాలాల్ మహారాజ్ జయంతి, సీత్లా పండుగ, తీజ్ పండుగలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలవు దినాలుగా ప్రకటించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లైవ్ నివేదికపై భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలకు యువత అండగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో లంబాడి ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాలపై యువత విస్తృతముగా భాగస్వాములు అవ్వడంపై అవగాహన కలిగించి వారిని జాతి పునర్నిర్మాణంలో బాగాస్వాములను చేసే విధంగా జిల్లా,నియోజక వర్గ, మండల కోఆర్డినేటర్లు, ఇన్చార్జిలు బాధ్యతలు చేపట్టాలని కోరారు.

**"లైవ్" నియామక పత్రాలు అందించిన జోనల్ ఇన్చార్జి**
భద్రాద్రి జోనల్ ఇంచార్జి బాలునాయక్ కారేపల్లిలో ఏర్పా టు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలువురుని నియామక పత్రాలను అందించారు. ఖమ్మం జిల్లా సాం స్కృతిక కార్యదర్శి భూక్య రమేష్ నాయక్, జిల్లా మహిళా విభాగం ఇన్చార్జి భూక్య ఝాన్సీ బాయి, వైరా నియో జకవర్గ ఇన్చార్జి వాంకుడోత్ గాంధీ నాయక్, నియో జకవర్గ కోఆర్డినేటర్ గుగులోతు శ్రీను నాయక్, నియో జకవర్గ సాంస్కృతిక కార్యదర్శి వాంకుడోత్ శ్రీను నాయక్, కారేపల్లి మండల కోఆర్డినేటర్ ఆంగోత్ రవి కుమార్ నాయక్, మండల ఇన్చార్జి హట్కర్ రాంబాబు నా యక్, మండల సంయుక్త కార్యదర్శి బాధావత్ నవీన్ నాయక్‌ను నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వై ఆకారం బ్రిడ్జి పై గుంతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనా దారులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతం లో ఎన్నో పోరాటాల ద్వారా అండర్ రైల్వే ప్రాంత ప్రజలు సాధించుకున్న వై ఆకారపు బ్రిడ్జి నేడు గుంతలతో దర్శనమిస్తున్నాయని 40 వ డివిజన్ కార్పొరేటర్, ఆర్ ఓ బి పరిరక్షణ సమితి కన్వీనర్ మరుపల్ల రవి అన్నారు. వై ఆకారపు బ్రిడ్జిపై వేలాది వాహనములు వెళ్ళుచున్నాయని బ్రిడ్జిపై 10 గుంతలు ఏర్పడి రోడ్డు కోసం నిర్మాణం చేపట్టినప్పుడు ఉపయోగించుకున్న సలాకులు బయటకు తేలి ఉండడం వలన అనేకమంది అట్టి గుంతలలో పడి గాయాలపాలగుచున్నారు. వర్షాకాలంలో గుంతలలో నీరు ఉండటం వలన వాహనదారు లు ఏర్పడక ప్రమాదానికి గురి అగుచున్నారు. రాత్రి వేళలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై కనీసం 5 లైట్లు మాత్రమే వెలుగుచున్నవని, చీకటిలో పాదాచారులు, వాహనదారులు వెళుతున్నారు. అలాగే ఉర్సు గుట్ట వద్ద గల ఆర్ ఓ బి పై గుంతలు ఏర్పడినవని, వెంటనే వై ఆకారపు బ్రిడ్జిపై గుంతలను పూడ్చాలని, రాత్రి వేళలో పూర్తిస్థాయిలో లైట్లను వెలుగుటకు అధికారులు చొరవ చూపాలని, లేనిచో నిరసనగా ప్రజల తరపున ఉద్యమాలు నిర్వహిస్తామని మరుపల్ల రవి హెచ్చరించారు.

## ఇండియన్ కాటన్ ఫెడరేషన్ కాన్ఫరెన్స్ కోయంబత్తూర్‌లో నిర్వహణ



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
ఇండియన్ కాటన్ ఫెడరేషన్, కోయంబత్తూర్, ఇండియన్ కాటన్ అసోసియేషన్ లిమిటెడ్, బతిండా సంయుక్తంగా నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ వారి ఆహ్వానం మేరకు ఆగస్టు 9,10 2024. రెండు రోజులు కోయంబత్తూర్, తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించిన ఆల్ ఇండియా కాటన్ కాన్ఫరెన్స్ సమావేశమున కు దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఎక్స్పోర్టర్స్, స్పిన్నింగ్ మిల్లర్స్, వ్యాపార ప్రతినిధులు హాజరై గత సంవత్సరం క్రాప్ ఎంత వచ్చినది, ఎంత కన్స%శీ%ప్షన్ అయినది, ఎక్స్పోర్ట్స్, ఇంపోర్ట్స్ ఎంత అయినవి రాబోవు కాటన్ సీజన్ లో క్రాప్ అంచనా సి సి ఐ కొత్త ఎం ఎస్ పి, నికర ధర, పంట ఉత్పత్తులు, ఇంటర్నేషనల్ మార్కెట్ గురించి కూలంకషంగా చర్చించారు. ఇట్టి చర్చలలో తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ పాల్గొని తెలంగాణ రాష్ట్రం లోని క్రాప్ ప్రొడక్షన్ గురించి, రాబోవు కాటన్ సీజన్ గురించి కులంకషంగా చర్చించి వివరాలు తెలియజేసినారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఒగ్గుల చిలకమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం చింత నెక్కొండ గ్రామానికి చెందిన కూడికాల సరోజన అనారోగ్యంతో మరణించడం తో శనివారం ఆమె భౌతిక దేహానికి నివాళులర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, జిల్లా, మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**హుజూర్ నగర్, ఆగస్టు 10(నినాదం న్యూస్ ):**
క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగించి పని ఒత్తిడిని తగ్గించడానికి ఎంతో దోహదపడతాయని హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి కోర్టు కానిస్టేబుల్ లకు నిర్వహించబోయే క్రీడా పోటీలను శనివారం బార్ అసోసియేషన్ హాల్ నందు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములను సహజమని వాటిని హుందాగా స్వీకరించాలే కానీ వ్యక్తిగత ప్రతిష్ట కొరకు కక్షలు పెంచుకోవద్దని సూచించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించి ఆగస్టు 15 రోజున జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం న్యాయమూర్తుల చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల కార్యదర్శి గుగులోతు వెంకటేష్ నాయక్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస రావు, కుక్కడపు బాలకృష్ణ, జక్కుల నాగేశ్వరరావు, చనగాని యాదగిరి, ఒట్టికూటి అంజయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, బుడిగ నరేష్, బానోతు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర, శరీర అవయవ దానంపై అవగాహన ముఖ్యం

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
నేత్ర,శరీర అవయవ దానం మీద అవగాహన ముఖ్యమని నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం అన్నారు. భూపాల్ పల్లి జిల్లా కేంద్రం లోని తేజస్విని గాంధీ కాలేజీ లో జిల్లా కన్వీనర్ కామిడి సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అవగాహన సమావేశం లో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్ర శరీర అవయవ దానం చేయడానికి అందరూ ముందుకు రావాలని, ముఖ్యంగా తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి తమ మరణానంతరం నేత్ర దేహ అవయవాలను తప్పనిసరిగా దానం చేసే సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమాల గడ్డ అని కాళోజి నారాయణరావు ఆరోజుల్లోనే తన మరణానంతరం తన పార్థివదేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా లో వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవ సంఘాలు తమ తమ కార్యక్రమాలు చేస్తూనే నేత్ర శరీర దాతల సంఘానికి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి నేత్ర శరీర అవయవ దానం




పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా వైద్య, ఆరోగ్యశాఖ సహకారంతో జిల్లా మండల, గ్రామ స్థాయిలో తమ తమ సిబ్బందికి వైద్య ఆరోగ్య సలహాలతో పాటు, నేత్ర శరీర అవయవ దానంపై అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ నేత్ర, శరీర, అవయవ దాతల సంగం రాష్ట్ర కో కన్వీనర్ చల్లా రాం కళ్యాణ్ మాట్లాడుతూ అవయవ దానాన్ని మించిన దానం లేదని వైద్య విద్యార్థుల పరీక్షల కోసం ప్రతి ఒక్కరూ అవయవ దానం,శరీర దాన కార్యక్రమానికి ముందుకు రావాలని తెలిపారు. అవయవ దానం అనేది ఎంతోమందికి పునర్జన్మ నిస్తుందని వారు తెలిపారు. భూపాల్ పల్లి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ నుండి ప్రోగ్రామింగ్ అధికారి ఉమా దేవి, రాష్ట్ర కో-ఆర్డినేటర్ కొండ్రెడ్డి మల్లారెడ్డి, మాట్లాడుతూ జిల్లా లో ప్రతీ ఆరోగ్య కేంద్రం లో నేత్ర శరీర అవయవ దానం మీధ అవగాహన కల్పిస్తామని చెప్పారు. భూపాల్ పల్లి జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది ఈ కార్యక్రమానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నేత్ర,శరీర అవయవ దాన కమిటీలను ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పలు తీర్మానాలు కూడా చేశారు. గొల్ల బుద్ధారం ప్రధానోపాధ్యాయులు మండల రవీందర్ రెడ్డి, బిల్లా రాజిరెడ్డి, సంజీవరావు, కాకతీయ మెడికల్ కళాశాలకు తమ అంగీకార పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు రాజు కుమార్, రాష్ట్ర ఉమ్మడి జిల్లా బాధ్యులు గోల సత్య నారాయణ,డాక్టర్ ఆడేపు రాజేంద్ర ప్రసాద్, రాజ మౌళి, రవి వర్మ, గోవర్ధన్,ఉపేందర్ రెడ్డి,మందల రవీందర్ రెడ్డి, బిల్లా రాజి రెడ్డి,రాజు, కొలుగూరి సంజీవ రావు,చంద్ర మౌళి,పద్మ, వెంకన్న, బండ సాయి రెడ్డి, జన విజ్ఞాన వేదిక నుండి సాంబయ్య, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సింగరేణి కార్మికులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు పాత మెనూ అమలు చేయాలి

**చింతపల్లి, ఆగస్టు 10 (నినాదం న్యూస్) :**
రాష్ట్రంలో విపరీతంగా పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్సు, కాస్మోటిక్ ధరలు పెంచి, పాత మెనూ ను యధావిధిగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని హాస్టళ్ళ ను శనివారం వారు పరిశీలించారు. నల్గొండ జిల్లాలో పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు గడిచినా,ఎస్సీ, ఎస్టీ ,బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నేటి వరకు దుస్తులు,దుప్పట్లు గాని పంపిణీ చేయకపోవడం విచారకరమని వారు అన్నారు. హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థులకు రావాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నేర్లపల్లి జై చరణ్, జల్లెల ఇద్ది రాములు,పొట్ల రాకేష్,గోలి శివ, బొంగరాల శివయ్య, మాతంగి



రాజు, లింగస్వామి,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో సమానత్వం కోసం పోరాడాలి

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం న్యూస్) :** అన్నీ రంగాలలో మహిళల సమానత్వం కోసం బలమైన పోరాటాలు నిర్మించాలని పి వో డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం నిజామాబాద్ నగరంలో ద్వారకానగర్ ఇఫ్ట్ కార్యాలయంలో పీవోడబ్ల్యూ నిజామాబాద్ జిల్లా 7వ మహాసభ నిర్వహించారు. ముందుగా పీవోడబ్ల్యూ జెండాను జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ మాట్లాడుతూ సమాజంలో మహిళల పోరాటాల ఫలితంగా ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, కానీ నేడు ప్రభుత్వాలు మహిళా చట్టాలను అమలు చేయటం లేదని అన్నారు. కొట్లాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు వెనక్కి తీసుకోపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా వయస్సుతో సంబంధం లేకుండా మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు చేస్తున్నారని వాటిని అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మనువాద భావజాలం, సామ్రాజ్యవాద విషసంస్కృతిలో బాగంగానే ఇలాంటివి జరుగుతున్నాయి అని అన్నారు. స్థిరమైన ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్స్ అమలు చేయాలని, మత్తు పదార్థాలు, మద్యానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాలో విప్లవాత్మక మార్పు కోసం మహిళలు చైతన్యవంతమై, బలమైన పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో వక్తలుగా వచ్చిన సీపీఐ (ఎం ఎల్)




న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత లు ప్రసంగిస్తూ.. ఆటవిక యుగం నుండి సమాజ పరిణామ క్రమంలో అభివృద్ధిలో మహిళా పాత్రే కీలకం అన్నారు. నేటికీ మహిళలు ప్రాధాన్యత ఉంటే మహిళ పథకాలు, మహిళల చుట్టూ రాజకీయాలు, దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారో అర్థం అవుతుంది అన్నారు. స్త్రీ , పురుష సమానత్వాని కై ఈ ప్రభుత్వాల మీద పోరాడాలని అన్నారు. ఈ సభకు అధ్యక్షత జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ వహించారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు నీలం లక్ష్మి, జి.సంజన, పద్మ, చిట్టెక్క, వెల్పూర్ లక్మి, అనంతక్కా, భారతి, డిశెట్టి రాధ, పుష్పాలత, అనురాధ, శైలజ మంది మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జోస్ అలుక్కాస్ జ్యువెలరీ షోరూంలో 60 వ వార్షికోత్సవ సంబరాలు

- కేక్ కట్ చేసి ప్రారంభించిన నగర మేయర్ దండు నీతూ కిరణ
- జోస్ అలుక్కాస్ సామాజిక సేవలు అభినందనీయం
- బ్రోచర్ ఆవిష్కరించిన నగర మేయర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం న్యూస్) :** జోస్ అలుక్కాస్ జువెలరీ షోరూం అధునాతన డిజైన్ లో బంగారు, వజ్రాభరణాలను అందుబాటులో ఉంచుతూ వినియోగదారుల అభిమానాన్ని చూరగోనడం అభినందనీయమని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు శనివారం జోస్ అలుక్కాస్ 60 వ వార్షికోత్సవ వేడుకల ప్రారంభ కార్యక్రమం షోరూం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ దండు నీతూ కిరణ్ కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించారు. మేయర్ చేతుల మీద బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోస్ అలుక్కాస్ ఆభరణాల రంగంలో 60 వసంతాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలను అందించడంతోనే ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆభరణాల వ్యాపారం తో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం హర్షణీమన్నారు. సి ఎస్ ఆర్ పండ్ ద్వారా




పాఠశాలకు డిజిటల్ పాఠాలు బోధించడానికి వీలుగా టీవీలు ఫర్నిచర్ అందజేశారని వివరించారు. ఆరు వారాల పాటు వినియోగదారులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేయడానికి ఏర్పాట్లు చేశారన్నారు. ఆరు కోట్ల రూపాయల బహుమతులు ఆరు వారాలపాటు అందించనున్నారని తెలిపారు. ప్రతివారం లక్కీ డ్రా ద్వారా విజేతలకు గృహోపకరణాలు బహుమతులుగా అందించడానికి అందుబాటులో ఉంచారన్నారు. ప్రతి కొనుగోలు పై బహుమతులు అందజేస్తున్నారని తెలిపారు. మెగా బంపర్ బహుమతులు గా ఆరు కార్లు అందజేస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధనీష్, ఫ్లోర్ మేనేజర్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ అవినీతి ప్రక్షాళన ఇంకా జరగాల్సిన అవసరం ఉంది

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం న్యూస్) :**
మునిసిపల్ అవినీతి ప్రక్షాళన ఇంకా జరగాల్సిన అవసరం ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్డాగా మారిందని, తాను గెలిచినప్పటి నుండి ఇదే విషయంపై పలుమార్లు హెచ్చరించడం జరిగిందని అన్నారు. శుక్రవారం మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంట్లో జరిగిన ఏసీబీ దాడుల్లో 6 కోట్లకు పైగా నగదు, పెద్దమొత్తంలో బంగారు ఆభరణాలు,విలువైన ఆస్తుల దస్తవేజులు దొరకడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మున్సిపల్ వివిధ



శాఖల్లో అవినీతి తిమింగిలాలు ఇంకా ఉన్నాయని, మునిసిపల్ అవినీతి ప్రక్షాళన ఇంకా జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అవినీతి పరులైన అధికారులు ఉన్నంత కాలం సామాన్యులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని ద్రాక్షల మిగిలిపోతాయాని మునిసిపల్ కమీషనర్, జిల్లా కలెక్టర్ క్రిందిస్థాయి అధికారులపైన శాఖల పైన ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయబద్ధమైన పాలన అందించాలని అలాగే ఇందూర్ నగర ప్రజల నుండి దోచుకున్న ప్రతి పైసా ఇందూర్ నగర అభివృద్ధికే ఖర్చుపెట్టాలని ఆ సొమ్ముపై ఇందూర్ నగర ప్రజలకే హక్కు ఉంటుందని ఏసీబీ అధికారులు రికవరీ చేసిన అక్రమ ఆస్తులు తిరిగి మునిసిపల్ ఖాతాలో జమచేసి అభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేసారు.

## ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళపై జాతీయ జండాను ఎగురవేయాలి

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం న్యూస్) :**
హర్ ఘర్ తీరంగా అభియాన్ లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో సమర యోధుడు లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాల శుద్ధి నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రోషన్ లాల్ బోర మాట్లాడుతూ జాతీయ భారతీయ పార్టీ పిలుపు మేరకు స్వతంత్ర దినోత్స్వవ సందర్భంగా రాబోయ్ తరాలకు వారి చేసిన త్యాగాలు అదేవిధంగా ప్రతి పౌరిడికి ఈ దేశం పైన భక్తి బాధ్యత గౌరవం పెరగాలని. కుల మత లకు చిన్న పెద్ద కుటుంబాలకు ధనిక పేద తేడా లేకుండా అందరూ 15 ఆగస్ట్ రోజున ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. లాల్ బహదూరు శాస్త్రి స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. సహాయ నిరాకరణ ఉప్పు సత్య గ్రహ క్విట్ ఇండియా ఉద్యమము లో పాల్గొని సుమారు 9 సంవత్సరలు జెల్లో ఉన్నాడన్నారు. స్వతంతం వచ్చిన తరువాత దేశానికి రెండోవ ప్రధాని గా సేవలు అందించారని, ఇండో పాకిస్థాన్ యొద్ధం ఓపందంలో సమయం లో అకస్మాతుగా మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, శీల శ్రీనివాస్, బొబ్బిలి వెను, దొంతుల రవి, ఆనంద్ రావు, సంజీవ్, సాయి, ప్రవీణ్, బంటు పండు తదితరులు పాల్గొన్నారు.

## హంగు ఆర్భాటాలు లేకుండా జన్మదిన వేడుకలు

- జన్మదినోత్సవమున మానసిక వికలాంగులకు అన్న ప్రసాద వితరణ
- అనాధ పిల్లల మధ్య కుమారుడు వేడుకలు జరపడం ఆనందంగా ఉంది
- మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్



**కోదాడ,జూలై 10 (నినాదం న్యూస్):**
మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ దంపతులు ద్వితీయ పుత్రుడు భైరవ రుద్ర పుట్టినరోజు సందర్భంగా హంగు ఆర్భాటాలకు పోకుండా సామాజిక స్పృహ కలిగిన కుటుంబం కేకులు కట్ చేయకుండా నిస్సహాయులకు అండగా ఉండాలని కోదాడలోని శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలోని మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. భైరవకు మానసిక వికలాంగులు స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం చేస్తూ నా కుమారుడి జన్మదిన వేడుకలను తల్లిదండ్రులు లేని అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో తప్పనిసరిగా అనాధ పిల్లల క్షేమం కొరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## పదోన్నతి పై ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన సోమోజీ

**- శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు**




**దోర్నకల్ /మరిపెడ ఆగస్టు 10(నినాదం న్యూస్ ):**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులం జూనియర్ కాలేజీలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా( లెక్చరర్) పని చేస్తూ ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొందిన సోమోజీ ను తోటి ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన సోమోజీ మాట్లాడుతూ పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యతను కూడా పెంచుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును సన్మార్గంలో నడిపించే విధంగా చూస్తానన్నారు.

# దిగ్గజ కంపెనీలతో భారీ పెట్టుబడుల ఒప్పందాలు

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం న్యూస్ ):**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పెట్టుబడులే లక్ష్యంగా జరుపుతున్న అమెరికా పర్యటనలో దిగ్గజ కంపెనీలతో భారీ పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు అదికారులతో ముఖ్యమంత్రి కొనసాగుతున్న అమెరికా పర్యటనలో ఇప్పటికే కాగ్నిజెంట్, అర్సీసియం, స్వచ్ఛ్ బయో, ట్రైజిన్ టెక్నాలజీస్, హెచ్ సీఐ హెల్త్ కేర్, కార్నింగ్, వరల్డ్ బ్యాంక్, వివింట్ ఫార్మా, ఆమ్ జెన్ ,చార్లెస్ స్వాబ్ వంటి దిగ్గజ కంపెనీలు తెలంగాణాలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయని ఆయన వివరించారు. కాగా మరికొన్ని కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ముందుకు వస్తున్నాయని ఆయన తెలిపారు. కొంతమంది పారిశ్రామికవేత్తల సహకారంతో వాల్ష్, ఫణి కర్రా అనే పెట్టుబడిదారులు వాల్ష్ కర్రా హోల్డింగ్స్ పేరిట నెలకొల్పిన కంపెనీ అమెరికా, సింగపూర్ కేంద్రాలుగా పని చేస్తోందని, ఈ కంపెనీదారులు తెలంగాణలో 100 మిలియన్లు పెట్టుబడి పెట్టేందుకు ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నదని ఆయన తెలిపారు వచ్చే ఐదేళ్ల లో తెలంగాణలో స్టార్టప్లు నెలకొల్పాలని, అందులో భాగంగానే హైదరాబాద్ లో నెలకొల్పే వీ హబ్ లో 5 మిలియన్లు పెట్టుపడి పెట్టాలని సదరు కంపెనీ నిర్ణయించుకున్నట్లు ఆయన వివరించారు. రాబోయే శతాబ్ధానికి సుస్థితరమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించేందుకు అవసరమైన పెట్టుబడి అవకాశాలను వృద్ధి చేయాలన్నఈ కంపెనీ సంకల్పం చాలా గొప్పదని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ హైదరాబాద్లో తమ కెపాబులిటీ సెంటర్ ను విస్తరించేందుకు ముందుకు రావడం ముదావహమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి బృందంతో సదరు కంపెనీ ప్రతినిధులు చర్చలు జరిపిన ఈ మేరకు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని ఆయన తెలిపారు. ఈ సెప్టెంబర్ నుంచి హైదరాబాద్ లో సంస్థ కార్యకలాపాలు ప్రారంభించనున్నదని, ఈ సంస్థ స్థాపనతో వందలాది మంది తెలంగాణ యువతీ యువకులకు ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నివారణ, చికిత్సలకు సంబంధిత అంశాలపై పని చేస్తోందని, ఔషధాలతో పాటు వ్యాక్సిన్లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోందని డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని, హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్ గా తీర్చిదిద్దాలనే రేవంత్ రెడ్డి ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. బీఆర్ఎస్ నేతల విమర్శలు అర్థరహితం సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనపై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు అర్థరహితమని డాక్టర్ కవ్వంపల్లి తీవ్రంగా ఖండించారు. ఓడిపోయిన నైరాశ్యం,ఓర్వలేనితనంతోనే సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

## మాజీ మంత్రి కేటీఆర్ జైలుకెళ్లడం పక్కా

### -కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం న్యూస్):**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.శనివారం హైద్రాబాద్ బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇతర పార్టీలను చీల్చి ప్రయోజనం పొందా లనే ఉద్దేశ్యం తమకు లేదని ఆయన చెప్పారు. కవితకు బెయిల్ విషయం బీజేపీకి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్న సమయంలో తనతో పాటు, అనేక మంది బీజేపీ కార్యకర్తలను హింసించారన్నారు.

## కొండగట్టులో భక్తుల రద్దీ



**మల్యాల ,ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువైంది. శ్రావణమాసం మొదటి శనివారం కావడంతో పాటు ఈ నెలలో రెండవ శనివారం విద్యాసంస్థలకు, కార్యాలయాలకు సెలవు ఉండడంతో వేలాది మంది భక్తులు కొండగట్టుకు చేరుకొని శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో కిక్కిరిసిన భక్తులు



**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా వెంకటేశ్వర స్వామి దర్శనం కొరకు ఉదయం నుండి భక్తులు బారులు తీరారు. ఆలయ అర్చకులు భక్తుల పేరు మీద ప్రత్యేక అర్చనలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ, శ్రావణమాసం ముక్కోటి దేవతల దర్శనానికి ప్రతిక అని ఈ మాసంలో దేవుళ్లను భక్తులు భక్తిశ్రద్ధలతో కొలిస్తే సకల శుభాలు జరుగుతాయని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. ఈ నెల రోజులపాటు ఆలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు ఉంటాయని భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా తెలిపారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అందేలా చూస్తా

- ఆరుగాలం కష్టించే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది
- రైతులు ప్రస్తుతం పొందే లాభాలకన్నా ఎక్కువ లాభాలు పొందేలా రైతు వేదికల ద్వారా అధికారుల తో అవగాహన సదస్సు
- రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం న్యూస్):**
వ్యవసాయాన్ని నమ్ముకొని ఆరుగాలం కష్టించే రైతులకు అధిక లాభం చేకూరడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుచున్న ఋణమాఫీ, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను అర్హులందరికీ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది అని రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం సైదాపూర్, దుద్దెనపల్లి క్లస్టర్ రైతువేదికలలో నిర్వహించిన వ్యవసాయ మరియు అనుబంధ రంగాల పథకాలపై అవగాహన సదస్సులో రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉదేశించి మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయాన్ని నమ్ముకొని ఆరుగాలం కష్టించే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలుచేయబడుచున్న రుణమాఫీ, గృహజ్యోతి, 500 గ్యాస్ సబ్సిడీ మొదలగు పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని, అ దిశగా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో అవగాహనను కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పథకాల అమలులో ఆదార్ లింకేజీ, రేషన్ కార్డు తదితర కారణాల ద్వారా అర్హులు లబ్ధిని పొందడం ఆలస్యమైనతే ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి కొరకు హుస్నాబాద్ ఏమెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, ఆయనకు లబ్ది చేకూరని పథకం వివరాలతో పాటు అవగాన సదస్సులో అధికారులు చెప్పిన పంటలపై ఆసక్తి ఉన్నవారు కూడా దరఖాస్తులను అందించవచ్చని, ఆయన లబ్ధిదారునికి పథకం అందక పోవడానికి గల సమస్యను పరిష్కరిస్తారని, అవసరమైతే హైదరాబాద్ లోని ఉన్నత అధికారులతో కూడా మాట్లాడి పథకం వర్తింప చేతరన్నారు. వీటితో పాటుగా సాగు చేయాలనుకునే ఇతర పథకాల అమలు అందుకు బ్యాంకు నుండి తీసుకోవాల్సిన ఋణం నుండి ప్రభుత్వం ద్వారా లభించే సబ్సిడీ వరకు అన్ని మీకు అందే వరకు చూసే బాధ్యత నేనే తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఒక్క సైదాపూర్ మండలంలోనే రెండు విడతలలో 3363 మంది లబ్ధిదారులకు 22.64 కోట్ల రుణమాఫిని అందించడం జరిగిందన్నారు. అంతకుముందు వ్యవసాయ సంబంధిత శాఖలు విద్యుత్ శాఖల అధికారులతో అధిక దిగుబడినిచ్చే సాగు గురుంచి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పథకాలు తద్వారా రైతులకు చేకూరే లబ్ది తదితర విషయాలను గురించి అవగాహన కల్పించారు. అనంతరం దుద్దెనపల్లి గ్రామంలోని మహిళా సంఘం ద్వార చేపట్టిన గుప్పెడు బియ్యం కార్యక్రమం ద్వారా గ్రామంలో ఆర్థికంగా వెనకబడిన రాజమ్మ, ఐలమ్మ లకు 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, పశు సంవర్ధక శాఖ అధికారి పి. శ్రీనివాస్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆర్. శ్రీనివాస్, సెరికల్చర్ అధికారి రషీద్, తహసీల్దార్ మంజుల, ఎంపిడిఓ యాదగిరి, పిఏ సి ఎస్ చైరమెన్లు బిల్ల వెంకట్ రెడ్డి, కొత్త తిరుపతి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### వేములవాడ-కొండగట్టు పుణ్యక్షేత్రాలకు కొత్త రైల్వే మార్గం కోసం కొట్లాడు

## దమ్ముంటే కరీంనగర్‌కు పెద్ద ప్రాజెక్టు తీసుకురా

- నియోజకవర్గ ప్రజల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్



**కరీంనగర్,ఆగస్టు 10(నినాదం న్యూస్ ):**
కేంద్ర మంత్రివర్గం శుక్రవారం 8 కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదముద్ర వేసిందని, ఇందులో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఒక కొత్త రైల్వే లైన్ మార్గం కూడా సాధించలేకపోవడం కేంద్ర మంత్రి బండి సంజయ్ అసమర్ధతే కారణమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. కరీంనగర్ కు సంబంధించి కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి ఒక ప్రతిపాదనైనా చేశారా.. మంజూరు కోసం కేంద్ర మంత్రులను కలిశారా.. ఏమైనా ప్రయత్నం చేశారా.. బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఒక్క ప్రాజెక్టు మంజూరు చేయించని దద్దమ్మ బండి సంజయ్ అని మండిపడ్డారు. బండి సంజయ్ మీకు దమ్ముంటే కేంద్ర మంత్రివర్గంలో కరీంనగర్ కు ఒక పెద్ద ప్రాజెక్టు మంజూరు చేయించేలా ఆమోదముద్ర వేయించాలని డిమాండ్ చేశారు. మొదటి సారి ఐదేళ్ల పదవీ కాలంలో ఒక పెద్ద ప్రాజెక్టు కూడా సాధించ లేకపోయారని పేర్కొన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మొత్తం 24,657 కోట్ల అంచనా వ్యయంతో ఎనిమిది కొత్త మార్గాలకు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. కరీంనగర్ పై మీకు ప్రేమ ఉంటే ఒక్క ప్రతిపాదన అయినా చేసి మంజూరు చేయించే వారని ధ్వజమెత్తారు. మనోహరాబాద్ టు హైదరాబాద్.. సిద్దిపేట టు సిరిసిల్ల-వేములవాడ కొత్తపల్లి రైల్వే లైన్ కోసం ప్రయత్నం చేస్తే ప్రజలు హర్షించే వారని పేర్కొన్నారు. ప్రజలకు ఎక్కడ ఏమి ఉపయోగమో అక్కడ ఆ పనులపై దృష్టి పెడితే ప్రజలు అది కాలాలపాటు గుర్తుంచుకుంటారని సూచించారు. అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే మాత్రం కరీంనగర్ ప్రజలు ఊరుకోరని పేర్కొన్నారు. ప్రతిసారి కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ ప్రజలను గందరగోలానికి గురి చేసే విధంగా ప్రవర్తించడమే మీ నైజామా అని ప్రశ్నించారు. మొదటి ఐదేళ్ల కాలంలో చేసిన తప్పిదాన్ని మళ్లీ బండి సంజయ్ చేస్తున్నారని, కేంద్ర మంత్రి పదవిలో ఉన్న దృష్ట్యా కరీంనగర్ ప్రజలు జీవిత కాలం మర్చిపోలేని అభివృద్ధి పనులను చేసి చూపించాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే కరీంనగర్ కు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి పెద్ద ప్రాజెక్టు మంజూరు చేయించాలని సూచించారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు తీసుకు రావాలని పేర్కొన్నాడు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో నమూనా ఎన్నికల కార్యక్రమం

**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం న్యూస్ )**
స్థానిక అల్గునూర్ పారమిత వరల్డ్ పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి , అసెంబ్లీ సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇ బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను పాఠశాల అధినేత డా ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించి, సమాజంలో ఓటుకు ఉన్న పాధాన్యత ను విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు లో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వియుయం.




ప్రసాద్, రమణ, వినోద్ రావు,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సాంఘీక ఉపాధ్యాయులు విజయ లక్ష్మీ , అలోక్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనరేట్‌లో నార్కోటిక్ సెల్ కార్యాలయం ఏర్పాటు

- నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు.
- నార్కోటిక్ జాగిలం లియోతో జిల్లా కేంద్రంలో తనిఖీలు
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం న్యూస్ )**
కరీంనగర్ పోలీసు కమిషనరేట్ లో నిషేధిత గంజాయి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు శనివారంనాడు బస్టాండ్ లోని పార్సెల్ ఆఫీసు,కిరాణా షాపులలో, పాన్ షాప్ హాస్టల్స్ , అనుమానిత ఇండ్లలో నిషేధిత పదార్థాలు గుర్తించడానికి పోలీస్ తనిఖీలు నిర్వహించారని కరీంనగర్ టౌన్ డివిజన్ ఏసీపీ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో కరీంనగర్ వన్ టౌన్ సీఐ సరిలాల్ సిబ్బందితో పాటు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జగిలాం లియో తో డాగ్ హాండ్లర్ కానిస్టేబుల్ ఏ శంకర్ కలిసి బస్టాండ్ , పలు పార్సెల్ ఆఫీసులు, కిరణా షాపుల్లో , పాన్ షాప్ మొదలగు ప్రాంతలు మరియు కొన్ని అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఎవరైనా వ్యక్తుల వద్ద , పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేక మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు తమవంతు భాధ్యతగా వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకి తెలియజేయాలన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు ఇక మీదట నిరంతరం కొనసాగుతాయని పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

## మానవత్వమా ఎక్కడ నీ చిరునామా

**జమ్మికుంట, ఆగస్టు10( నినాదం న్యూస్):**
అనారోగ్యం బారిన పడి చనిపోయిన భర్తను తలుచుకుంటూ మనోవేధనకు గురవుతున్న ఆమె... ముగ్గురు బిడ్డలను పెంచి పోషించడమెలా అన్న ఆందోళనతోనూ కాలం వెల్లదీస్తోంది. వీటికి తోడు అత్తింటి వారు పెడుతున్న ఇబ్బందులు ఆమెకు నరకం చూపిస్తున్నాయి. చివరకు భర్త సంవత్సరీకం చేసేందుకు కూడా సహకరించకపోవడంతో ఇంటి ముందే తంతు పూర్తి చేసింది. మానవత్వపు విలువల పథనానికి నిలువుటద్దంగా నిలిచిన ఈ ఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. బాధితురాలి కథనం ప్రకారం... వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం జీలుగులకు చెందిన రవళికి, హుజురాబాద్ పట్టణంలోని శ్రావణ్ లకు వివాహం జరిగింది. వీరిద్దరి దాంపత్యంలో ఇద్దరు ఆడ, ఒక మగ సంతానం కలిగింది. అనూహ్యంగా శ్రవణ్ అనారోగ్యానికి గురి కావడంతో వైద్య పరీక్షలు చేయించడంతో క్యాన్సర్ అని తేలింది. చికిత్స చేయించుకుంటున్న క్రమంలో శ్రవణ్ 2023 ఆగస్టు 23న మరణించాడు. పసివారని ముగ్గురు బిడ్డలతో రవళి భర్తను కోల్పోయి దీనావస్థలో కొట్టుమిట్టాడుతోంది. అయితే ఇంటిని ఖాలీ చేయాల్సి రావడంతో మరోచోట రవళి తన బిడ్డలతో కలిసి అద్దెకు నివసిస్తోంది. అయితే శ్రవణ్ మరణించిన తరువాత రవళిని మెట్టినింటి వారు ఇంటికి రానివ్వకపోవడంతో పాటు తమతో పాటు కలిసి పెంచుకునేందుకు కూడా చొరవ చూపకపోగా ఆమెను మరింత మానసిక వేధనకు గురి చేశారు. శనివారం తన భర్త సంవత్సరికం నిర్వహించాల్సి ఉన్నందున మెట్టినింటికి చేరుకున్న రవళికి చేదు అనుభవమే ఎదురైంది. ఇంటికి తాళం వేసిన ఆమె అత్తింటి వారు అక్కడ తంతు పూర్తి చేసేందుకు సహకరించలేదు. ఇప్పటికే తనకు, తన బిడ్డలకు నిలువ నీడ లేకుండా చేసిన అత్తింటి వారి తీరుతో విసిగిపోయిన రవళి కనీసం తన భర్త పుణ్యతిథి రోజు కూడా ఇలా వ్యవహరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తోంది. తనతో పాటు ముగ్గురు బిడ్డల బాగోగులు చూసుకోవాలని వేడుకున్నా కూడా పట్టించుకున్న పాపాన పోలేదని రవళి ఆరోపిస్తోంది. అత్త మామలు వీరగోని మొగిలి, లచ్చుమ్మలు తనను ఆదరించడం కూడా లేదని, మిగతా కుటుంబ సభ్యులు కూడా తమను ఇంట్లోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. తమకు న్యాయం చేయాలని, బిడ్డలను ఆదుకోవాలని కోరుతోంది.



## ఘనంగా ఈటల జమున జన్మదిన వేడుకలు

- అమ్మ అని పిలిస్తే ఆకలి తీర్చే అన్నపూర్ణ ఈటల జమున
- అనాథాశ్రమంలో మిఠాయిలు పంచి పెట్టిన ఈటెల అభిమానులు




**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ మాజీ శాసన సభ్యులు మాజీ మంత్రి ప్రస్తుతం మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున జన్మదిన వేడుకలు శనివారం జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఎర్ర వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు ఈటల జమున అన్నపూర్ణమ్మ గా గుర్తింపు ఉంది. అమ్మ అని పిలిస్తే అన్నం పెట్టి తల్లిలాగా ఆదరించి కష్టసుఖాలను విచారించి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న గొప్ప మనసున్న వ్యక్తి ఈటల జమున అని వారు అన్నారు. కార్యకర్తలను కన్నబిడ్డల్లాగా చూసుకునే ఈటల దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో వారి సేవలు హుజురాబాద్ నియోజకవర్గం లో తిరిగి అందించాలని వారు ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పసునూటి శివ,పరశు రామ్,ప్రశాంత్,రాజు,అనిల్,కిరణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి ఉచిత కంటి ఆపరేషన్లు



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం న్యూస్ ):**
శనివారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్ ఎంజేఫ్ జోన్ చైర్ పర్సన్, రీజియన్ 8 జోన్ 2 లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 జి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి లో శనివారం రోజున కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి బాలమ్మ ,కరీంనగర్ భారత్ టాకీస్ రోడ్డు కు చెందిన అనసూయ, కన్నాపూర్ గ్రామం శంకర పట్నం మండలం కు చెందిన చింతరెడ్డి మణెమ్మ కు, పోతారం గ్రామం పున్న రాజవ్వ ,ముత్యాల భూమయ్య లకు పోరండ్ల గ్రామానికి చెందిన తోడంగా లచ్చవ్వ కు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ , ట్రస్ట్ మెంబర్ కోల అన్నారెడ్డి సహకారంతో నేటి రోజు వరకు 129 ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగినది పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది .ఈరోజు కంటి శాస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ కన్నాపూర్ గ్రామం తాజా మాజీ సర్పంచ్ లయన్ వెంకటరమణారెడ్డి పోతారం గ్రామం తాజా మాజీ ఎంపీటీసీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు ఇందుకు సహకరించిన సిబ్బందికి ధన్యవాదాలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియసిన లయన్ చింతల కిషన్ పటేల్ అందరికి ధన్యవాదములు తెలిపారు.

## కేరళలోని వయనాడు బాధితులకు విరాళాలు సేకరణ

**కేసముద్రం ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేరళ, రాష్ట్రంలోని వయనాడులో వర్షాల వల్ల కొండ చర్యలు విరిగిపడి వరదలో చిక్కుకున్న బాధితుల సహాయార్థం కోసం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి పూలే సెంటర్ వరకు విరాళాలు సేకరించినారు. సేకరించిన మొత్తం రూ.10000/వేల రూపాయలను సిపిఎం పార్టీ జిల్లా కమిటీకి అందించడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, బొబ్బల యాకోబు రెడ్డి, మండల కమిటీ సభ్యులు అల్పుగొండ సావిత్ర, కవటి నరసయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, మరియు కదిర రాజు పాల్గొన్నారు.



## మహనీయులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత

**-బింగి కరుణాకర్ బీజేపీ జిల్లా కార్యదర్శి**



**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రాచపల్లి గ్రామంలోని గాంధీ మహాత్ముని విగ్రహన్ని శుద్ధిచేసి అనంతరం పూలమాలతో అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం రావడానికి ఎంతోమంది మహనీయులు ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. అనేకమంది మహనీయుల పోరాటం ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని, ఈరోజు మనమందరం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే దానికి ఆ మహనీయుల కృషి ఫలితమే కారణమని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, వారి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని తిరుపతిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,బింగి కరుణాకర్,మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు,మద్దూరి మల్లేశం,బెల్లం హరీష్, రాజుకుమార్, రాజ అంకుశావళి,కతంగూరి నరేందర్ రెడ్డి,మహేందర్, అరవింద్, సదానందం,శ్రీకాంత్, చంద్రయ్య, దీలిప్, దేవరాజు,రాకేష్, రమేశ్,శ్రీనివాస్, రాజు, శ్రీధర్,రమేశ్,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అరకొర జీతాలు అడ్డగోలు వెట్టిచాకిరి

- నాలుగు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్న హాస్పిటల్ సిబ్బంది
- డ్యూటీకి అరగంట ఆలస్యమైన 500 కట్
- టియుసిసి ఆధ్వర్యంలో హాస్పిటల్ ముందు ధర్నా




**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ (టియుసిసి) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ కో -ఆర్డినేషన్ (టియుసిసి) జాతీయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ మాట్లాడుతూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి షానిటేషన్ పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారని అన్నారు. ఆసుపత్రి సూపరెంటెంట్, ఆర్ ఎమ్ లను జీతాలు గురించి ఫోన్ లో మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని విమర్శించారు. కార్మికులతో మాత్రం వెట్టిచాకిరీ చేపించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కార్మికులు డ్యూటీకి ఒక్క 15 నిముషాలు లెట్ గా వస్తే పని చేపించుకొని అప్సంట్ వేసి జీతం రూ.500 లు కట్ చేస్తున్నారని ఇదేక్కడి న్యాయం అని ప్రశ్నించారు. కార్మికులకు నెలకు 11వేలు జీతం ఇస్తూ 500లు ఇలా కట్ చేస్తారని ప్రశ్నించారు. వైద్య అధికారులు స్పార్క్ కాంట్రాక్టర్ సంస్థ యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రతి నెల 5 నుండి 10వ తేదీ కల్లా కార్మికుల జీతాలు వేస్తామని ఒప్పందం చేసుకున్న కాంట్రాక్టు సంస్థ యాజమాన్యం నాలుగు నెలల ఫ్యామిలీ జీతాలు వేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ హాస్పటల్ సూపర్వైజర్లు కార్మికులను తీవ్రంగా వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కార్మికులను వేధింపులకు గురి చేసిన సూపర్వైజర్ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికుల పీఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేసారు. ఈఎస్ఐ సౌకర్యం కలిపించాలని అన్నారు. కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యోగం భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సమ్మెలో ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ హాస్పిటల్ నాయకులు జగన్, రాజయ్య, సదానందం, చంద్రమౌళి, స్వరూప, అనిత , హేమలత, రాధా,శ్యామల తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో భక్తుల రద్దీ



**మల్యాల, ఆగస్టు 10(నినాదం న్యూస్) :**
శ్రావణ మాసం మొదటి శనివారం రోజున గ్రామాలలోని ఆలయాల్లో భక్తుల సందడి ఎక్కువగా కనిపించింది. శనివారం శ్రావణ మాసం మొదటి శనివారం కావడంతో పాటు నెలలో రెండవ శనివారం పాఠశాలలకు,ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో ఆలయాలన్నీ కిక్కిరిసి పోయాయి. మల్యాల మండల కేంద్రంలోని శివాలయం తో పాటు మరమాంజనేయ స్వామి , మార్కండేయ ఆలయంతో పాటు మండలంలోని మట్టినుతి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ముత్యంపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం తాటిపెల్లి మార్కండేయ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసి పోయాయి.

## సరస్వతి ఆలయంలో చైర్పర్సన్ పూజలు

**జగిత్యాల, ఆగస్టు 10 (నినాదం న్యూస్):**



జగిత్యాల అర్బన్ కాలనీ లోని నూకపల్లి సరస్వతి గుట్ట వద్ద సరస్వతి ఆలయంను శనివారం జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దాసరి లావణ్య, మరియు బొడ్ల జగదీశ్, కృదాసు నవీన్, బద్దం లత జగన్మోహన్ రెడ్డి, కొలగాని ప్రేమలత సత్యం, కూతురు శేఖర్, జుంబర్తి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

# కేటాయించకపోవడం దురదృష్టకరం

- లక్ష్య సాధన కోసం మీవెన్నంటే ఉంటా
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల, ఆగస్టు 10(నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన నిరవధిక నిరసన కార్యక్రమం ఎనిమిదో రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జర్నలిస్టులు చేపడుతున్న నిరసన శిబిరానికి హాజరై మాట్లాడుతూ జర్నలిస్టులు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాంటి వారికి అన్యాయం జరగడం బాధాకం మన్నారు. గతంలో చాలా సార్లు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కొరకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేశానని, కొందరి వల్ల సాధ్యపడలేక పోయిందన్నారు. అది అందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు సాధించే వరకు వెన్నంటే ఉంటానని అన్నారు. జిల్లా పరిషత్ మాజీచైర్పర్సన్ దావా వసంత సురేశ్




మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు అనుకుంటే అది సమస్యే కాదన్నారు. ఈ సమస్యపై కావాలని దృష్టి పెడుతలేరన్నారు. నాయకులు జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావ్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పిటిసిలు జలంధర్, భూమన్న, సింగిల్ విండో చైర్మన్ మాధవరావు, పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసపట్ల లక్ష్మీ నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ అనుముల్ల జయశ్రీ రఘు, గుంటి గంగారం, రాపర్తిపర్తి రవి, సామల్ల సతీశ్, రామచందర్, స్వర్ణకార సంఘం, బులియన్ అసోసియేషన్ నాయకులు గన్నేరువరం బుచ్చయ్య, ముమ్మడి నాగభూషణం, శేఖర్ గంగాధర్, గిరి ప్రవీణ్, రమేశ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు. పి ఆర్ టి నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఆనందరావు, వేణుగోపాలరావు, మల్లారెడ్డి, టి పి టి ఫ్ నాయకులు యాద రామకృష్ణ, దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు పి కమలాకర్ రెడ్డి, గుడ మల్లారెడ్డి, బైరి రాజేష్ గౌడ్, బొడ్డుపల్లి అంజయ్య, బెజ్జంకి సంపూర్ణ చారి, సిరిసిల్ల వేణుగోపాల్, జహీరుద్దీన్ హనుమంత్ పటేల్, కే లక్ష్మారెడ్డి కోల హరీష్ గౌడ్, కడార్ల రంజిత్, మండలోజు ప్రసాద్ లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో,టి. యు.యూ.డబ్ల్యూ.జే, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, ఏ.ప్రదీప్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## స్వాతంత్రం కోసం

# పోరాటం చేసిన గొప్ప వ్యక్తులు ఫ్రీడమ్ ఫైటర్స్

- స్వాతంత్ర సమర యోధులను స్మరించుకోవడం మన బాధ్యత
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం న్యూస్) :**
దేశ స్వాతంత్రం కోసం నిస్వార్థంగా తమ జీవితాలను త్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఫ్రీడమ్ ఫైటర్స్ అని, స్వాతంత్ర ఉద్యమానికి మూల స్తంభాలుగా నిలిచిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను గౌరవించుకొని, స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం రోజున జమ్మికుంట పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన దీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసి, దేశం కోసం వారూ చేసిన సేవ, త్యాగాలను స్మరించుకొని, గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోధులు పడిన బాధలు, కష్టాలు, ఎదురుదెబ్బలు మాటల్లో చెప్పలేమన్నారు. ఆగస్టు 15, 1947 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎందరో త్యాగధనుల కృషి ఫలితమేనన్నారు. బ్రిటిష్ పాలన నుండి భారతదేశాన్ని విడిపించడానికి దేశంలోని స్వాతంత్ర సమరయోధులు ఎంతో శ్రమించి, పోరాడారని , చివరికి తమ ప్రాణాలను కూడాఅర్పించారన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర సమరయోధులు దేశ ప్రజల స్వేచ్ఛను కాపాడడానికి ఏలాంటి శిక్షణ లేనప్పటికీ యుద్ధానికి కూడా వెళ్లి దేశ భవిష్యత్తు తరాల కోసం ఆలోచన చేశారని, వారి త్యాగాల పునాదుల మీదనే భారతదేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం



చేసిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను భావితరాలు ప్రతి ఒక్కరూ గౌరవించుకుని, స్మరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సంపత్ రావు మాడ గౌతమ్ రెడ్డి జీడి మల్లేష్ శీలం శ్రీనివాస్ ఆకుల రాజేందర్ కోరే రవీందర్ పల్లపు రవి దొంతుల రాజకుమార్ ఠాగూర్ రాజేష్ కైలాష్ కోటి గణేష్ అప్పం మధు యాదవ్ మోతే స్వామి ఇటికలు స్వరూప కొలకాని రాజు తూడి రవిచంద్ర రెడ్డి ఎదలపురం అశోక్ గండికోట సమ్మయ్య మోడెం రాజు ఠాగూర్ రాకేష్ బల్లుకురి రాజేష్ గిరివేని విజేందర్ మల్లాడి సమ్మిరెడ్డి బచ్చు శివకుమార్ రాచపల్లి ప్రశాంత్ గర్రెపల్లి నీరుపా రాణి బూరుగుపల్లి రామ్ యంసాని శశిధర్ మర్రి రవీందర్ ఊడుగుల మహేందర్ పొన్నగంటి రవికుమార్ ముకుందం సుధాకర్ రాపర్తి ప్రవీణ్ అప్పల రవీందర్ కన్నెబోయిన బద్రి కుంభాల వెంకట్రాజ్యం నాగపురి విజయ్ యాంసాని సమ్మయ్య గుర్రం పరశురాం మంతిని అశోక్ తాళ్లపల్లి తిరుపతి %ూ% సుజన శ్రీ రాపర్తి అఖిల్ కేశ స్వరూప రామస్వామి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ సేవలు చిరస్మరణీయం

- మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొన్నగంటి మల్లయ్య

**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం న్యూస్ ):**
మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మాజీమంత్రి పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ సేవలు చిరస్మరణీయమని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం చౌరస్తాలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోవెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్స్ కోసం నిరంతరం పోరాడి సాధించిన మహానేత, బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయులు మున్నూరు కాపు ముద్దుబిడ్డ కేంద్ర మాజీ మంత్రి ,మాజీ గవర్నర్ జస్టిస్ పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య ,సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ లు మాట్లాడారు.న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, కేంద్ర మంత్రిగా పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, సముద్ధరణకు, దేశానికి స్వర్గీయ శివశంకర్ చేసిన సేవలు ఉమ్మడి రాష్ట్రంలో బీసీలకు, జాతీయ స్థాయిలో ఓబీసీలకు విద్యా,ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో




రిజర్వేషన్స్ సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సమాజంలో అట్టడుగు నుండి వచ్చిన వ్యక్తి శివశంకర్ బీసీల లో 96 కులాలను చేర్చడానికి కృషి చేశారని వారు కొనియాడారు. హైదరాబాదులోని కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థుల వసతి గృహం ఏర్పాటు చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలను మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు . ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు పొన్నగంటి రాము, పొన్నగంటి సారంగం, మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు పొనగంటి సంపత్ వి ఏ పి, ఆకుల నారాయణ, ఏ బూసి సంపత్ ,పొనగంటి మల్లయ్య , ఎడ్ల రాజేందర్, ముకుంద సుధాకర్, అప్పాల రవీందర్, పొన్నగంటి సతీష్,ఏభూషి సంపత్, శేశాల మొగిలి, పొన్నగంటి సందీప్ , పొన్నగంటి ప్రభాకర్, కాసర్ల సతీష్, పొన్నగంటి రవీందర్ , పొనగంటి అనిల్,గిర్నాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి భూ కబ్జాకు పాల్పడిన బిఎస్సార్ గార్డెన్ యజమానులు?

- అనుమతి లేకుండా అక్రమంగా రోడ్డు నిర్మాణం
- వేసిన పంటను నాశనం చేశారు
- న్యాయం చేయాలని బాధితుల వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ లోని వరంగల్ రోడ్ హెచ్ పీ పెట్రోల్ పంపు ఎదురుగా గల పొంద్రాల నాగరాజుకు సర్వే నెంబర్ 2420 లోగల 21 గుంటల వ్యవసాయ భూమి ఉండగా అందులో మూడు గంటల భూమిని బిఎస్సార్ గార్డెన్ వారు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. హుజరాబాద్ లో నివాసం ఉంటున్న నాగరాజు తన భూమిని గతంలో కూడా ఇదే విధంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే కోర్టును ఆశ్రయించానని, కోర్టు తీర్పు కూడా తనకే సానుకూలంగా ఉందని నాగరాజు చెప్పుకొచ్చారు. దీంతోపాటు గత 15 రోజుల క్రితం హుజురాబాద్ ఆర్డిఓ, ఎంఆర్ఓ తో సర్వే జరిపించి కబ్జాకు ప్రయత్నించిన భూమి తనకే చెందుతుందని వారు కూడా దగ్గరుండి హద్దులు చూపించి వెళ్లారని అన్నారు. అనంతరం తమకు సంబంధించిన భూమిలో నాటు కూడా వేశామని అన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఎవరు లేని సమయంలో తాము వేసిన పంట పొలం నాశనం చేస్తూ తిరిగి ఫంక్షన్ హాల్ కు టిప్పర్లతో మట్టి పోయించారని ఆవేదన వ్యక్తం చేశాడు. బిఎస్ఆర్ గార్డెన్ వారికి ఎలాంటి ఆధారాలు లేకున్నా తమ భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఎస్ఆర్ గార్డెన్ కి వెళ్లేందుకు దారి లేకపోతే దారి కోసం తమ భూమిలోని కొంత



భాగాన్ని విక్రయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని చెప్పినప్పటికీ వినడం లేదని అన్నారు. తన భూమిని కబ్జాకు ప్రయత్నించడంతో పాటు పంటపొలాన్ని నాశనం చేసినందున శనివారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో బిఎస్ఆర్ గార్డెన్ వారిపై కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు. సంబంధిత అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి తనకు న్యాయం జరిగేలా చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కరాటే అంతర్జాతీయ యుద్ధ క్రీడా

**-ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి**



**మల్యాల ఆగస్టు 10 (నినాదం న్యూస్) :**
కరాటే అంతర్జాతీయ స్థాయి యుద్ధ క్రీడ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్లో జి ఆర్ ఆర్ కరాటే అకాడమీ వారు నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలో పథకాలు సాధించిన మల్యాల ఎక్స్ రోడ్డు లోని ఆల్ఫోర్స్ ఎన్ఎస్ వి విద్యార్థులు పథకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడిన ఆయన క్రీడా పోటీల్లో పాల్గొనడం వలన ఎన్నో విషయాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని ప్రత్యక్షంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామన్నారు. ఈ క్రమంలో ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాజశ్రీ కన్వెన్షన్ లో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ లో పాఠశాల చెందిన క్రీడాకారులు కె అశ్వథామ, జి శ్రీ హర్ష, కే చరిత్ కరాటే లోని కుమితే విభాగంలో బంగారు పతకాలు సాధించారని, జి అఖిల్, ప్రహలాదిక్య రజత పథకాలను రిషిత్ కాంస్య పథకాన్ని గెలుచు కోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించి మరిన్ని పథకాలు పొందేందుకు విద్యార్థులు చేసే కృషికి ప్రోత్సాహం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల శ్రేయస్సుకోసం జంతు సంరక్షణ కేంద్రం

**-ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్**



**జగిత్యాల, ఆగస్టు 10(నినాదం న్యూస్):**
పట్టణ ప్రజల శ్రేయస్సు కోసమే జంతు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో పట్టణ ప్రగతి నిధులతో దాదాపు 35 లక్షలతో జంతు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఎన్నికల కోడ్ వల్ల కొంత ప్రారంభం ఆలస్యం అయిందన్నారు.కుక్కలకు కుటుంబ నియంత్రణ కోసం జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి రోజూ 16 కుక్కలకు శస్త్ర చికిత్స చేయటం జరిగుతుందన్నారు.జిల్లాలోనే మొదటి జంతు సంరక్షణ కేంద్రం జగిత్యాలలో ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.కుక్క కాటుకు గురయ్యే వారి సంఖ్య ఈ మధ్య కాలంలో పెరిగిందని,జగిత్యాల పట్టణ సమస్యలు వివిధ వార్త పత్రికలో,నాయకులు ద్వారా తెలుసుకొని కేంద్రం ఏర్పాటుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. బడుగు బలహీనర్గాలకు న్యాయం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.టీ అర్ నగర్ లో 150 మందికి డబల్ బెడ్ రూం ఇండ్ల ను పంపిణీ చేశామని, మరి కొంత మందికి వచ్చేలా చూస్తామన్నారు.116 మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల సహకారంతోనే జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు.టి ఆర్ నగర్ లో కొంత నీటి సమస్య ఉందని 38 కోట్ల నిధులు కూడా మంజూరు అయ్యాయని సమస్య పరిష్కరిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిరంతర ప్రక్రియ ప్రజల్ని ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేశ్, కమిషనర్ సమ్మయ్య,స్థానిక కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్, చాంద్ పాషా,డి ఈ యాదగిరి, ఏ ఓ శ్రీనివాస్, కౌన్సిలర్ లు, వార్డు నాయకులు, మహిళలు, యువకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న గుంతను పూడ్చివేసిన యువకులు

**మల్యాల, ఆగస్టు 10 (నినాదం న్యూస్) :**
మల్యాల మండలం నూకపల్లి శివారులో జగిత్యాల ప్రధాన రహదారిపై వరద కాలువ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న గుంతను నూకపల్లి గ్రామానికి చెందిన యువకులు శనివారం పూడ్చి వేశారు. గత కొన్ని రోజులుగా తరచు ప్రమాదాలకు కారణమవుతున్న గుంత వల్ల ప్రయాణికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను గుర్తించి గుంతను పూడ్చివేసిన యువకులను మల్యాల ఎస్సై నరేష్ అభినందించారు.

# మీరు డైలీ అవకాడో తింటున్నారా..?

**లేదంటే ఈ లాభాలన్నీ మిస్ అయినట్టే..! అవకాడోలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అవకాడోలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు పెరగాలి అనుకునే వారికి అవకాడో చాలా ఉపయోగపడుతుంది.**



అవకాడోలోని యాంటీ ఏజింగ్ గుణాలు చర్మకాంతిని పెంచి అందాన్ని మెరుగుపరుస్తాయి. షుగర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్న వారు తరచూ అవకాడో తినాలి. దీన్ని తినడంవల్ల శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దాంతో రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. టైప్ 2 మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఈ పండు తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అవకాడోలోని హెల్తీ ఫ్యాట్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అవకాడో రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపు చేస్తుంది. అవకాడో ఆర్థరైటిస్ నొప్పులను తగ్గిస్తుంది. అకాడోలోని కాల్షియం ఎముకలను బలంగా మార్చుతాయి. మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవకాడో తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చిన్న వయస్సులోనే కంటి సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడో తప్పక తినాలి. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. అవకాడోలో కంటిని చూపును మెరుగుపర్చే పోషకాలు ఉన్నాయి. అంతేకాదు.. అవకాడోలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. కాబట్టి దీని రెగ్యులర్ వినియోగం మీ ఎముకలకు బలాన్నిస్తుంది. అవకాడో రోజూ తినటం వల్ల గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఊబకాయంతో బాధపడేవారికి కూడా ఈ పండు చాలా మంచిది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలవల్ల కీళ్ల నొప్పులు, వాపులు, ఎలాంటి ఇన్‌ఫ్లమేషన్‌ల నుంచి అయినా ఉపశమనం పొందవచ్చు.

అవని

# ఆకుకూర రోజూ తింటే ..

## ఎన్ని రకాల ప్రయోజనాలో తెలుసా?

**ఆకు కూరలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు పదే పదే చెబుతున్నారు. అలాంటి ఆకుకూరల్లో గోంగూర కూడా ఒకటి. దీనినే పుంటికూర అని కూడా అంటారు. గోంగూరతో పచ్చడి, పప్పు, పులిహొరను, గోంగూర చికెన్,గోంగూర మటన్, ఇలా రకరకాల వంటకాలు తయారు చేస్తారు. గోంగూర కేవలం రుచిలోనే కాదు..ఆరోగ్య పరంగా అనేక ప్రయోజనాలు కలిగి ఉందని మీకు తెలుసా..? తరచూ గోంగూర తింటే ఆరోగ్యానికి పుష్కలమైన ఉపయోగాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..**

గోంగూరలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి నోటికి రుచిని అందించడంతో పాటు శరీరానికి అనేక పోషకాలను అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గోంగూర ఆకులను తీసుకుని వాటికి కొద్దిగా ఆముదం రాయాలి. ఆ ఆకులను వేడి చేసి వాపు, గడ్డలు, నొప్పులు ఉన్నచోట కట్టులా కట్టాలి. దీంతో నొప్పి, వాపు తగ్గుతుంది.

గోంగూరలో ఎ, బి1, బి2, బి9 విటమిన్లతో పాటు విటమిన్ సి కూడా ఉంటుంది. అంతేకాదు..గోంగూరలో క్యాల్షియం, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, ఐరన్ వంటి ఇతర ఖనిజాలు కూడా ఉన్నాయి. అంతేకాకుండా యాంటీఆక్సిడెంట్స్ మరెన్నో పోషక పదార్థాలు ఉంటాయి. రేచీకటితో బాధపడేవారు గోంగూరను తింటే మంచి ఫలితం ఉంటుంది. గోంగూర పూలను దంచి అరకప్పు రసం చేసి దాన్ని వడకట్టి దానిలో అరకప్పు పాలు కలిపి ఉదయం, సాయంత్రం రెండుపూటలా తాగితే. కంటికి మంచి జరుగుతుంది.



మిరపకాయలు వేయకుండా ఉప్పులో ఊరవేసిన గోంగూరతో అన్నం తిన్నా కూడా విరేచనాలకు చెక్ పెట్టవచ్చు. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడంలో, జీర్ణ శక్తిని పెంచడంలో గోంగూర ఎంతో సహాయపడుతుంది. రక్త హీనత సమస్యతో బాధపడే వారు గోంగూరను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. గోంగూర ఆకుల పేస్ట్‌ను తలకు పట్టించి కొంతసేపు అయ్యాక స్నానం చేయాలి. దీనివల్ల జుట్టు రాలడం, చుండ్రు సమస్య తగ్గుతుంది. గోంగూర నుంచి తీసిన జిగురును నీటిలో కలిపి తాగితే విరేచనాలు తగ్గుతాయి.

గోంగూరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి బాడీలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీనివల్ల బరువు కూడా తగ్గే అవకాశం ఉంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. గోంగూరలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. మనకు రోజూవారీగా కావాల్సిన విటమిన్ సిలో 53 శాతం గోంగూరలో ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దగ్గు, ఆయాసం, తుమ్ములతో బాధపడేవారికి గోంగూర ఉపశమనం కలిగిస్తుంది. ఈ సమస్యతో బాధపడేవారు గోంగూర తినడం వల్ల ఫలితం ఉంటుంది.

# కొబ్బరి పువ్వు తింటే..

## బోలెడు బెనిఫిట్స్ ..



కొబ్బరి పువ్వులో కూడా పుష్కలమైన ప్రయోజనాలను కలిగి ఉంది. ఇందులో డైటరీ ఫైబర్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి.ఇందులో కార్బోహైడ్రేట్లు, కరిగే చక్కెరలు కూడా ఉన్నాయి. కొబ్బరి పువ్వు తినడం వల్ల అలసట, నీరసం వంటి సమస్యలను దూరం చేస్తుంది.

కొబ్బరి పువ్వులో ఉండే యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ పరాన్నజీవి వల్ల మన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కొబ్బరి పువ్వు మధుమేహంతో సంబంధం ఉన్న లక్షణాలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నివారిస్తుంది. కొబ్బరి పువ్వు ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా క్యాన్సర్ నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు కొలెస్ట్రాల్‌ను మెరుగుపరుస్తుంది, గుండె జబ్బులను నివారిస్తుంది. కొబ్బరి పువ్వు థైరాయిడ్‌ను నివారించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు జుట్టును బలంగానూ, నల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు చర్మం దతలు, చిన్న మచ్చలు, నల్ల మచ్చలను నివారిస్తుంది, సూర్యరశ్మి నుంచి రక్షణ కల్పిస్తుంది. కొబ్బరి పువ్వు తినడం మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు మూత్రపిండాలు, మూత్రాశయ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కొబ్బరి హార్మోన్ బ్యాలెన్సింగ్ ప్రయోజనాలు అందిస్తుంది. ఇందులోని కొవ్వు ఆమ్లాలు ప్రొజెస్టెరాన్, ఈస్ట్రోజెన్‌లను తొలగించడంలో



సహాయపడతాయి, హార్మోన్ల సమతుల్యత చెక్కుచెదరకుండా ఉంటుంది.కొబ్బరి పువ్వు తినడం వల్ల ఇన్సులిన్ స్రావాన్ని మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. మధుమేహం వ్యాధితో బాధ పడుతున్న వారు కొబ్బరి పువ్వు దొరికినప్పుడు.. దాన్ని మిస్ చేసుకోకుండా తీసుకోవాలి. అంతేకాదు కొబ్బరి పువ్వు తినడం వల్ల బరువు కూడా తగ్గుతారు. కొబ్బరి పువ్వులో కేలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. దీంతో బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది.

నినాదం మార్కెట్ NINADAM MARKET

# ఐపీఓకి వచ్చిన ఓలా..

## తొలి రోజే 20శాతం లాభాలు.. షేర్లు కొంటే లాభమేనా?




**ప్రస్తుతం ఐపీఓ ట్రెండ్ నడుస్తోంది. అన్ని ప్రముఖ ప్రైవేటు కంపెనీలు ఐపీఓకు వెళ్తున్నాయి. సాధారణ ప్రజలకు సైతం కంపెనీల్లో షేర్లు కొనుగోలు చేసే అవకాశాన్ని కంపెనీలు అందిస్తున్నాయి.**

ఈ క్రమంలో ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓకి వెళ్లింది. ఆగస్టు 9వ తేదీ శుక్రవారం ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఫ్లాట్ లిస్టింగ్‌తో స్టాక్ మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. కంపెనీ షేర్లు బీఎస్ఈలో ఒక్కొక్కటి రూ. 75.99 వద్ద లిస్టయ్యాయి. దాని ఐపీఓ ఇష్యూ ధర రూ. 76. అయితే తరువాత, కంపెనీ షేర్లు పుంజుకుని చివరికి బీఎస్ఈలో ఒక్కొక్కటి రూ. 91.18 వద్ద 20 శాతం లాభంతో రోజును ముగించాయి.

నిపుణులు ఏం చెబుతున్నారంటే..

ఎన్ఎస్ఈలో ఓలా ఎలక్ట్రిక్ ఒక ఫ్లాట్‌ను రూ. 76 చొప్పున ప్రారంభించింది. అయితే, తర్వాత, అది ఒక్కసారిగా లాభపడి, 20 శాతం లాభంతో రూ.91.20 వద్ద ముగిసింది. స్ట్రీట్ ఎక్స్‌పెక్టేషన్స్ కంటే తక్కువ డిమాండ్ వచ్చినప్పటికీ ఓలా స్ట్రీట్ ఎక్స్‌పెక్టేషన్స్ కంటే బాగా లిస్ట్ అయ్యిందని దీనికి మార్కెట్ మూడ్ కారణమని నిపుణులు చెబుతున్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, రిస్క్ తీసుకునే పెట్టుబడిదారులు 2-3 సంవత్సరాల కనిష్ట హోల్డింగ్ వ్యవధితో వీటిని కొనసాగించాలని సూచిస్తున్నారు. స్టాక్ దాని ఇష్యూ ధర కంటే చాలా తక్కువగా అందుబాటులో ఉంటే, 2-3 సంవత్సరాల ప్రయాణంలో భాగంగా పెట్టుబడిదారులను రిస్క్ తీసుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. దీర్ఘకాలంలో ఇది బాగానే ఉంటుంది. అయితే స్వల్ప కాలంలో చాలా హెచ్చు తగ్గులు కనిపించే అవకాశం ఉంది.

ఇవి గమనించుకోవాలి..

ఈవీ మార్కెట్లో ఓలా ఎలక్ట్రిక్ ప్రసిద్ధ కంపెనీ అయినప్పటికీ సంస్థ ప్రస్తుత ఆర్థిక పనితీరు బాలేదు. కాస్త నష్టాలతో ముందుకు సాగుతోంది. ఈవీ మార్కెట్లో పోటీతత్వం కారణంగా ఈ ల్యాండ్ స్కేప్ పెట్టుబడిదారుల ఉత్సాహం తగ్గింది. లిస్టింగ్ కు ముందు నెగెటివ్ గ్రే మార్కెట్ సెంటిమెంట్ ప్రతిబింబిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇక్కడ ఫ్లాట్ లిస్టింగ్ లాభదాయకతకు స్పష్టమైన మార్గాన్ని ప్రదర్శించడానికి, ఈవీ మార్కెట్ సంక్లిష్టతలను సమర్థవంతంగా నావిగేట్ చేయడానికి ఓలా ఎలక్ట్రిక్ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఇన్వెస్టర్లు నిష్క్రమించి మైనర్ ప్రాఫిట్‌ని బుక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే రిస్క్ తీసుకోవాలనుకునే వారు స్టాప్ లాస్‌ను 70 కంటే తక్కువగా ఉంచడం ద్వారా తమ స్థానాన్ని నిలబెట్టుకోవచ్చు.

# పాస్‌పోర్ట్, బోర్డింగ్ పాస్ అవసరం లేని విమానాశ్రయం

**ఈ రోజు కూడా ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లైట్ ఎక్కే ముందు ప్రయాణికులు ఒకసారి కాదు చాలా సార్లు చెక్ చేసే ప్రక్రియ ద్వారా వెళ్ళవలసి ఉంటుంది. ప్రయాణం అంతర్జాతీయంగా ఉంటే ఈ ప్రక్రియ చాలా పొడవుగా, ప్రాసెస్ ఎక్కువ ఉంటుంది.**

అయితే త్వరలోనే ప్రయాణికులు ఈ ఇబ్బందుల నుంచి విముక్తి పొందనున్నారు. అబుదాబిలోని జాయెద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణీకులు పాస్‌పోర్ట్, ఐడీ చూపకుండానే చెక్-ఇన్, బోర్డింగ్ వంటి సౌకర్యాలను త్వరలో పొందుతారు.

సీఎన్ఎన్ నివేదిక ప్రకారం, అబుదాబిలోని జాయెద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అతి త్వరలో పెద్ద మార్పులు జరగబోతున్నాయి. దీని తరువాత, ప్రజల అంతర్జాతీయ ప్రయాణ అనుభవం పూర్తిగా మారుతుంది. ఇన్నోవేటివ్ స్మార్ట్ ట్రావెల్ ప్రాజెక్ట్ కింద 2025 నాటికి ఈ పాస్‌పోర్ట్‌ను ఆధునిక సాంకేతికతతో సన్నద్ధం చేయాలని, ప్రతి ప్రవేశం, నిష్క్రమణ వద్ద బయోమెట్రిక్ సెన్సార్‌లను ఇన్‌స్టాల్ చేయాలనే ప్రణాళిక ఉంది. దీనివల్ల ఎక్కడికైనా వెళ్లి వచ్చే ప్రక్రియ వేగంగా



సురక్షితంగా, ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

బయోమెట్రిక్ సెన్సార్ల ద్వారా ప్రయాణికులను గుర్తింపు: దీని గురించి సమాచారం ఇస్తూ జైదా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఆండ్రూ మర్ఫీ మాట్లాడుతూ.. ఎలాంటి ముందస్తు రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా బయోమెట్రిక్ సెన్సార్‌ను రూపొందించినట్లు తెలిపారు. అటువంటి పరిస్థితిలో ప్రయాణీకులు విమానాశ్రయం ప్రవేశ, నిష్క్రమణ పాయింట్ల గుండా వెళుతున్నప్పుడల్లా అది స్వయంచాలకంగా ప్రయాణికుల గుర్తింపును ప్రమాణీకరిస్తుంది. ఈ పని కొన్ని సెకన్లలో పూర్తవుతుంది. ఇది విమానాశ్రయంలో పట్టే సమయాన్ని కూడా తగ్గిస్తుంది.

అటువంటి పరిస్థితిలో ప్రయాణికులు 15 నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో గేటుకు చేరుకుంటారు. ఇప్పటికే విమానాశ్రయంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు ఆండ్రూ మర్ఫీ తెలిపారు. ఎతిహాద్ ఎయిర్‌లైన్స్ విమానాలు ఇప్పటికే దీనిని ఉపయోగిస్తున్నాయి.

అబుదాబి ప్రయాణం పర్యాటకులకు మరింత సులభతరం ఒక పర్యాటకుడు యుఎఇకి వచ్చినప్పుడల్లా, అతని బయోమెట్రిక్ డేటా, పౌరసత్వం మొదలైన వాటికి సంబంధించిన సమాచారం ఇమ్మిగ్రేషన్‌గా తీసుకోబడుతుంది. ఇప్పుడు ఈ డేటాను ఉపయోగించి విమానాశ్రయంలో ఆ వ్యక్తుల బయోమెట్రిక్ గుర్తింపు జరుగుతుంది.

# భారీగా పెరిగిన కేపీఐ గ్రీన్ ఎనర్జీ షేర్లు..

## రెండింతలు పెరిగిన నికర లాభం

**సౌరశక్తి సంస్థ సోలార్ కంపెనీ కేపీఐ గ్రీన్ ఎనర్జీ షేర్లు గురువారం దూసుకుపోయాయి. ఈ కంపెనీ షేర్లలో 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్‌లో రూ.1,014.2 వద్దకు చేరాయి.**

ఏప్రిల్-జూన్ 2024 త్రైమాసిక ఆర్థిక ఫలితాలను కంపెనీ అంతకు ముందు రోజు విడుదల చేసింది. త్రైమాసికంలో కేపీఐ గ్రీన్ ఎనర్జీ ఏకీకృత నికర లాభం ఏడాది ప్రాతిపదికన దాదాపు రెండింతలు పెరిగి రూ.66.11 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.33.26 కోట్లు. ఈ త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.349.85 కోట్లకు పెరిగిందని, గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఇది రూ.190.56 కోట్లుగా ఉందని కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది.




కేపీఐ గ్రీన్ ఎనర్జీ షేర్లు ఉదయం బీఎస్ఈ 969 రూపాయల వద్ద లాభాలతో ప్రారంభమయ్యాయి. రోజులో ఇది మునుపటి ముగింపు ధర నుండి 5 శాతం జంప్ చేసి, గరిష్టంగా రూ. 1013.35 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.12200 కోట్లు. జూలై 18, 2024 వరకు కంపెనీలో ప్రమోటర్లు 53.09 శాతం వాటాను కలిగి ఉన్నారు. గత ఏడాది కాలంలో షేరు ధర దాదాపు 280 శాతం పెరిగింది..గత 4 ఏళ్లలో ఈ స్టాక్ 12109 శాతం రాబడిని ఇచ్చింది. ఆగస్టు 7, 2020న బీఎస్ఈలో కేపీఐ గ్రీన్ ఎనర్జీ షేరు ధర రూ. 8.3. ఎవరైనా 4 సంవత్సరాల క్రితం ఈ ధరకు షేర్లలో రూ.50,000 ఇన్వెస్ట్ చేసి, ఇంకా ఆ షేర్లను విక్రయించకపోతే, నేటికి అతని పెట్టుబడి రూ.61 లక్షలు అవుతుంది. లక్ష రూపాయల పెట్టుబడి 1.22 కోట్ల రూపాయలుగా మారేది.

కేపీఐ గ్రీన్ ఎనర్జీ బోర్డు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 5 ఫేస్ వ్యాల్యూవ్ కలిగిన ఒక్కో షేరుకు రూ.0.20 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీని రికార్డు తేదీ 21 ఆగస్టు 2024. కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీల రికార్డులలో ఈ తేదీ నాటికి షేర్ల లాభదాయకమైన యజమానులుగా ఉన్న షేర్‌హోల్డర్‌లు డివిడెండ్‌ను స్వీకరించడానికి అర్హులు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.5 ఫేస్ వ్యాల్యూవ్‌తో 4 శాతం లేదా రూ.0.2 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను తన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఆమోదించి, ప్రకటించారని కంపెనీ ప్రకటించింది. ఈ మధ్యంతర డివిడెండ్‌ను చెల్లించడానికి రికార్డు తేదీ ఆగస్టు 21. డివిడెండ్ డిక్లరేషన్ తేదీ నుండి 30 రోజులలోపు సభ్యుల రిజిష్టర్‌లో పేర్లు ఉన్న షేర్‌హోల్డర్‌లకు రికార్డ్ తేదీ నాటికి డివిడెండ్ చెల్లించబడుతుందని కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలి

### -మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్,ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివా రించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. శ నివారం మండల కేంద్రంలోని పురాతన శివాల యంలో స్వచ్ఛదనం పచ్చదనంలోభాగంగా ము న్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,ఆ లయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో ప్రతి ఒక్కరు మొక్కలు నా టి కాలుష్యాన్ని నివారించాలన్నారు.ఈ కార్యక్ర మంలో శివాల య చైర్మన్ అల్లంకి సత్యనారా యణతో పాటు డైరెక్టర్ చేపూరి రవీందర్ గౌడ్, రాజు,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,అర్చకుడు మహే ష్,పల్ల సురేష్,వెంకన్న,భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమానికి 100 ఏళ్లు



**ధర్మారం ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
క్విట్ ఇండియా ఉద్యమం మొదలై 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా రాష్ట్రంలో ఉద్యమ స్ఫూర్తిని పూర్తి చేసుకుంటూ హైదరాబాద్ లో క్వి క్విట్ ఇండియా ఉదయమా రాష్ట్ర అధ్యక్షులు మరియు కార్యదర్శి అయినా మధ్యల జితేందర్ సద్గుణ రావు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో గాంధీభవన్ నుండి గన్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపాలకు నివాళులు అర్పించారు. అదే స్ఫూర్తిని ధర్మారంలో కొనసాగిస్తూ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో పలువురు అదే స్ఫూర్తిని నెమరు వేసు కొంటూ ఆ రోజులలో ఉద్యమం మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆధ్వర్యంలో ఉప్పెనుల ఎగిసిపడి దేశవ్యాప్తంగా ప్రజలంతా పాల్గొని బ్రిటిష్ వారిపై పోరాటం చేసి మనకు స్వతంత్రం అందించారు అలాగే మనం ఇప్పుడు అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలే వారి త్యాగఫలం అని అన్నారు ఈ కార్యక్రమంలో బుల్లి స్వామి, ఎండి బాబ పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో స్వచ్ఛదనం- పచ్చదనం ర్యాలీ




**పెద్దపల్లి రూరల్, ఆగస్టు 10 ( నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ దనం-పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఈరోజు 17, 18, 19,20 వ వార్డుల్లో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, 19వ వార్డ్ కౌన్సిలర్ బెక్కం అంజమ్మ ప్రశాంత్ పాల్గొన్నారు.

## మంథని ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజనల్ మేనేజర్ సుచరిత



**మంథని టౌన్ ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
శ్రావణ మాసం చాలెంజ్ లో భాగంగా కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ భూపతిరెడ్డి శనివారం మంథని ఆర్టీసీ డిపోను సందర్శించి ఉద్యోగు లందరితో గేట్ మీటింగ్ నిర్వహించారు.శ్రావణమాసం నందు శుభ ముహూర్తాలు ఉన్నందున ప్రయాణికుల కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధిక ఆదాయం తేవడానికి విలువైన సలహాలు సూచనలనుఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ వి.శ్రవణ్ కుమార్.అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్. ఎల్ హెచ్ శ్రీనివాస్, ఎస్ డి ఐ గోపాల్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దంపతులకు స్వామివారి శేష వస్త్రాలు అందజేత

### -ఆలయ కమిటీ చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ



**సుల్తానాబాద్, ఆగస్ట్ 10 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ఆలయ చైర్మన్ అల్లంకి. భాగ్యలక్ష్మి సత్యనా రాయణ కుమారుడు అరుణ్ మనిషా దంపతు ల పెళ్లిరోజును పురస్కరించుకొని స్వామివారి శేష వస్త్రాలను అర్చకుడు వడ్లకొండ మహేష్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా శా లువాతో దంపతులను ఘనంగా సత్కరించా రు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాయమల్లు,శివాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి గొంతుకగా యుటిఎఫ్!



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10(నినాదం న్యూస్ )
శనివారం రోజున యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందురావ్ టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ పతాకవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు.1974 లో ఏర్పడ్డ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నిరంతరం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల పోరాటాలు కొనసాగిస్తూ, విద్యారంగ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు .కేవలం ఉపాధ్యాయుల హక్కుల మీద మాత్రమే ప్రశ్నించడం కాకుండా, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తగిన సూచనలు,సలహాలు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ విద్యారంగా అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు . అధ్యాయనం,అధ్యాపనం,సామాజిక స్పృహ అనే మూడు సూత్రాలపై ఏర్పడ్డ యుటిఎఫ్ ఎప్పటికప్పుడు సమకాలిన అంశాలను అధ్యయనం చేస్తూ, స్టడీ సర్కిల్స్ ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తూ, భారీ వరదలు, కరోనా వంటి విపత్తుల సందర్భంలో అవసరమైన సహాయ కార్యక్రమాలు నిర్వహించడంలో టీఎస్ యుటిఎఫ్ ముందుంటుంది. అన్నారు. అకస్మాత్తుగా జరిగే ఆనుకొని ప్రమాదాల వలన చనిపోయిన సభ్యులకు కుటుంబాలను తమ సామాజిక బాధ్యతగా ఆదుకునే కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటుచేసి చనిపోయిన ప్రతి సభ్యుని కుటుంబానికి 600000/-ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని అన్నారు .నిరంతరం ఉపాధ్యాయ సమస్యల మీద పోరాటాలు చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలిచి ఉపాధ్యాయుల హృదయాలలో ఒక పోరాట సంఘంగా గుర్తింపు తెచ్చుకున్నదన్నారు . కామ్రేడ్ కీ.శే. చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి మరియు నాగేటి నారాయణ పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ జంగయ్య, చావు రవి గార్ల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా టీఎస్ యుటిఎఫ్ గా ఉపాధ్యాయుల మన్ననలు పొందుతూ నేటికీ ఉపాధ్యాయ ఉద్యమంలో అగ్రస్థానంలో ఉన్నదన్నారు . అవసరమైన సందర్భంలో కలిసి వచ్చే ఇతర సంఘాలతో కలుపుకొని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీగా ఏర్పడి ఉమ్మడి ఉద్యమ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ వస్తున్నదని . ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హేమంత్ షిండే, కోశాధికారి తంగడిపల్లి రమేష్, కాంపెల్లి ఉషన్న, కోట తిరుపతి, రాపర్తి నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు



**బెల్లంపల్లి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఓ ఇంట్లో రహస్యంగా పేకాట ఆడుతున్న 7గురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు.ఈ దాడిలో వారి వద్ద నుండి19వేల 5వందల నగదు,6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్ నగర్ లో ఒక ఇంట్లో రహస్యంగా పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తడక రవి(అశోక్ నగర్),పిల్లి రాజు(బజార్ ఏరియా),ఎండి యాకూబ్(హనుమాన్ బస్తి),పిట్టల సంపత్(హన్మాన్ బస్తి),నార్ల శ్రీనివాస్(హన్మాన్ బస్తి),పసుల వెంకటస్వామి(రడగంబాల బస్తి),మంద కృష్ణ(డబ్బు సేట్ లైన్) అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బస్తీలో ప్రభుత్వ విద్యుత్ సరఫరా చేయాలని వినతి



**బెల్లంపల్లి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 21వ వార్డు బూడిది గడ్డ బస్తీలోని సింగరేణి క్వార్టర్స్ ఏరియాలలో ప్రభుత్వ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ డిఈ భానోత్ రాజన్న కు కాంగ్రెస్ 21వ వార్డు ఇంచార్జి ఎలుక ఆకాష్ శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నో సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో పని చేస్తున్న వారు,పదవి విరమణ పొంది ఇక్కడే నివసిస్తు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని పట్టాలు పొందిన స్థానిక బస్తివాసులకు ప్రభుత్వ విద్యుత్ శాఖ ద్వారా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన డిఈ ఎఈ శ్రీనివాస్,లైన్ మెన్ లను పంపి సర్వే చేసి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో పాతకుల సురేష్ బస్తివాసులు పాతకుల సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జస్టిస్ పుంజాల శివశంకర్ జయంతి వేడుకలు

- శివశంకర్ కృషితోనే బీసీలలో ఏ, బి,సి,డి వర్గీకరణ
- 95 వ జయంతి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందా గోపి



**కేసముద్రం ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
మాజీ కేంద్ర న్యాయ శాఖ మంత్రి, మాజీ గవర్నర్, బీసీ రిజర్వేషన్ల సాధకుడు , ఇందిరా గాంధీ రాజకీయ సలహాదారు పుంజాల శివశంకర్ కృషి ఫలితమే బీసీలలో ఏబిసిడి వర్గీకరణ విధానం అమలైందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందా గోపి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంకే కన్వెన్షన్ హాల్లో మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జస్టిస్ శివ శంకర్ 95 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చందా గోపి మాట్లాడుతూ బీసీ కులాల అభ్యున్నతికి వారి సంక్షేమానికి న్యాయబద్ధమైన రిజర్వేషన్ల అమలుకు అహర్నిశలు కృషిచేసిన ఆత్మబంధువు పుంజాల శివశంకర్ అని అన్నారు. శివ శంకర్ చొరవతో 1969 లో బిసి అభివృద్ధికి అనంతరామన్ కమిషన్ ఏర్పాటయి 30% రిజర్వేషన్ లు సూచిస్తే కొందరు ఆధిపత్య కులాల వర్గాలు కుట్రలు పన్ని కొన్ని కులాలను బీసీ జాబితా నుండి తీసివేస్తే సుప్రీంకోర్టులో కేసు వేసి పోరాడి విజయం సాధించడం జరిగింది . 1972లో అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి గారు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తే వాటికి వ్యతిరేకంగా 110 పిటిషన్లు దాఖలు అయితే బీసీల హక్కులు మరియు అవకాశాల కోసం తన సొంత ఖర్చులతో 18 నెలలు ఢిల్లీలో ఉండి సుప్రీంకోర్టులో కేసు సొంతంగా వాదించి విజయం సాధించారన్నారు. శివశంకర్ జన్మదిన పురస్కరించుకొని సాధించిన విజయాలను నేటి తరానికి తెలియజేసి ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలు కొనసాగించేలా కృషి చేస్తే అదే ఆయనకు గొప్ప నివాళి అని అన్నారు. శివశంకర్ తనయుడు డాక్టర్ పుంజుల వినయ్ కుమార్ తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ ల శాతం పెంచాలని తన సొంత ఖర్చులతో సుప్రీంకోర్టులో కేసు వేసి గెలిచి 33% రిజర్వేషన్స్ అమలయ్యేలా చేస్తే రెండవ టర్ములో పాలకులు మళ్లీ వాటిని యధాస్థితికి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కమటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం, గౌరవ సలహాదారులు రావుల మురళి, లక్కాకుల సత్యనారాయణ, ముత్యాల శివకుమార్, కమటం పెద్ద కుమారస్వామి, బనిశెట్టి వెంకటేష్, గుంజపొడుగు కొమ్మన్న, దల్వాయి శ్రీనివాస్, పిన్ని రాము పాల్గొన్నారు..

## ఘనంగా హర్ ఘర్ తిరంగా అభియాన్



**చింతపల్లి ,ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుల శివర్ల రమేష్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు శనివారం హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాలను శుభ్రపరిచారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు స్థానిక ఎక్స్ రోడ్ వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, సీనియర్ నాయకులు కుక్కుడపు రామకృష్ణ, దళిత మోర్చా నాయకులు నల్ల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు కుందేళ్ళ చిన్న కేశవ ,బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్, బూత్ అధ్యక్షులు మోర వెంకటరమణ, రాపర్తి సతీష్, నాళ్ల శివకుమార్, శివర్ల నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండల పరిధిలో ఉన్న కె ఎం ఆర్.ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన పంగ మల్లయ్య యాదవ్ కుమారుడు పంగ శ్రీశైలం , సంహిత ల వివాహ మహోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ ఎంపీటీసీ లాలు నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచిన బిజెపి నాయకులు



**బెల్లంపల్లి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బిజెపి తాండూరు మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మండలంలోని కాసిపేట గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం శుభ్రపరచి పాలాభిషేకం చేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,ఎస్సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి,సీనియర్ నాయకులు తుకారం,రామగౌని మహేందర్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు పుట్ట కుమార్,నాయకులు ఉప్పుట్ల దుర్గచరణ్,ఆవుల చందు,దండనాయకుల చందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని నిరసన



**బెల్లంపల్లి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి క్వార్టర్ లకు సింగరేణి యాజమాన్యం విద్యుత్ సరఫరా నిలిపివేసినందుకు పాత జిఎం కార్యాలయం ఎదుట పలు బస్తీల బాధితులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.పట్టణంలోని బెల్లంపల్లి బస్తీ,బూడిదిగడ్డ బస్తి,టేకుల బస్తీ లకు చెందిన పలువురు మహిళలు,పురుషులు సింగరేణి అధికారుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు కార్యాలయం ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత 3రోజులుగా తాము అంధకారంలో బిక్కుబిక్కుమంటు జీవిస్తున్నామని,చీకటి వల్ల విష పురుగులు,పాములు తేళ్ల తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని,మూడు రోజులుగా నిద్ర లేక గడుపుతున్నా కూడా తమ వద్దకు వచ్చి చూసిన నాదులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సంబంధిత సింగరేణి,ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు,స్థానిక ఎమ్మెల్యే,జిఎం స్పందించి తమ క్వార్టర్ లకు విద్యుత్ సరఫరా పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున రోడ్లపై బైఠాయించి రాస్తారోకోలు,ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## లంచం ఇవ్వకండి,సమాచారం ఇవ్వండి



**బెల్లంపల్లి ఆగస్టు 10 (నినాదం న్యూస్):**
రాష్ట్ర విద్యుత్ శాఖ వినియోగదారులకు,రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తుందని బెల్లంపల్లి డిఇ బానోతు రాజన్న అన్నారు.శనివారం బెల్లంపల్లి డిఈ కార్యాలయం వద్ద లంచం ఇవ్వకండి,అడిగితే సమాచారం ఇవ్వండి అనే నినాదాలతో కూడిన గోడ ప్రతులను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అవినీతి రహిత వ్యవస్థ ఏర్పాటుకు విద్యుత్ శాఖ నిబద్ధతతో పనిచేస్తుందన్నారు.విద్యుత్తు కనెక్షన్లు,సరఫరా విషయాలలో వినియోగదారులు ఎవరికి లంచం ఇవ్వకూడదని అలా ఎవరైనా తమ సిబ్బంది ఇబ్బందులకు గురి చేసినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1064,9281033233 సెల్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.అదేవిధంగా స్టిక్కర్లపై ఉన్న క్యూఆర్ కోడ్ తోను తెలపవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఈ బొంకూరి శ్రీనివాస్,రాజన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృధా ఖర్చుల కన్నా... అన్నదానం మేలు

- మునగాల ఎస్.ఐ



**మునగాల,ఆగస్టు10 (నినాదం న్యూస్):** అనవసరపు వృధా ఖర్చులు చేయడం కన్నా ఆ పైకంతో పేదలకు ఒక్క రోజైనా అన్నదానం చేయడం మేలు.. అని అన్నారు. మునగాల ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం తన రెండవ కుమారుడు భైరవ రుద్ర పుట్టినరోజు వేడుకలను కోదాడలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ....అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని,నిరుపేదలకు, అనాధలకు, మానసిక వికలాంగులకు తమవంతు సహాయం అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని సూచించారు. పుట్టినరోజు వేడుకలకు హంగులు, ఆర్భాటాల ఖర్చులు చేసే దానికన్నా పేదలకు అభాగ్యులకు అన్నదానాలు , ఆర్థిక సహాయం చేయడం ఆత్మ సంతృప్తిని కలిగిస్తుందని, పుట్టినరోజు వేడుకల సందర్భంగా వృధా ఖర్చుల కన్నా పేదలకు అన్నదానంతోనే ఆత్మసంతృప్తి...దానాలన్నింటిలోకి అన్నదానం మిన్న అని, అన్నదానాన్ని మించినది మరొకటి లేదని చెప్తుంటారు పెద్దలు...ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా%8%% ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కాని అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారన్నారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు శనగల జగన్మోహన్రావు మాట్లాడుతూ.... మునగాల ఎస్.ఐ ఎస్సై ప్రవీణ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని మానసిక వికలాంగుల కు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ ప్రాపర్టీ షోకు శ్రీలీల తళుకులు




**హైదరాబాద్, ఆగస్టు 10, (నినాదం న్యూస్):** కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరుగుతున్న క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో కు వచ్చిన టాలీవుడ్ నటి శ్రీలీల శనివారం సందడి చేసింది. ఈ ప్రదర్శన అఖండ విజయంగా నిలుస్తోందనీ, సందర్శకుల అద్భుతమైన స్పందన లభిస్తోందనీ ఈ సందర్భంగా ఆమె అన్నారు. హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్ రంగంలోని అత్యుత్తమ ప్రాజెక్టులను ప్రదర్శించే ఈ అద్భుతమైన ఈవెంట్‌ను నిర్వహించినందుకు శ్రీలీల క్రెడాయ్ బృందాన్ని అభినందించింది. నగరంలో రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన వృద్ధిని సాధించిందని పేర్కొంటూ, ఈ ప్రదర్శనలో పాల్గొన్న అందరు రియల్ డెవలపర్‌లకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపింది. హైదరాబాద్ నగర శరవేగ అభివృద్ధిపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ఈ నగరంలో ఇల్లు కొనుగోలు చేసి, సుఖసౌకర్యాలతో జీవించాలనే వారి కలను సాకారం చేసుకోవడానికి ఇదే సరైన సమయం అని శ్రీలీల పేర్కొన్నారు. కాగా, కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న ఈ 2వ క్రెడాయ్ ప్రాపర్టీ షో, ఆగస్టు 11, 2024 వరకు సందర్శకులను ఆకట్టుకునేందుకు సిద్ధంగా ఉంది. ఈ ప్రదర్శనలో బాలానగర్, కొంపల్లి, షామీర్‌పేట్, మేడ్చల్, ఆల్వాల్, పటాన్‌చెరు వంటి ప్రధాన ప్రాంతాలలో ఉన్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, ప్లాట్లు మరియు వాణిజ్య స్థలాలు వంటి విభిన్న ప్రాజెక్టులు ఉన్నాయి. హైదరాబాద్‌లోని అత్యుత్తమ రియల్ ఎస్టేట్ ఆఫర్‌లను అన్వేషించే వారికి ఇదొక అవకాశం గా చెప్పవచ్చు.




## వంతెనపై జర పైలం

జయశంకర్ భూపాలపల్లి– పెద్దపల్లి జిల్లా సరిహద్దుల్లోని అడవిసోమన్‌పల్లి సమీప మానేరు వంతెన ప్రమాదకరంగా మారింది. పలుచోట్ల దెబ్బతిన్నప్పటికీ మరమ్మత్తుల ఊసే లేదు. కాటారం –మంథని రహదారి నిత్యం రద్దీగా ఉంటుండగా, వంతెనపై ఎప్పుడే ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా ఆర్‌అండ్ బి అధికారులు తగు చర్యలు చేపట్టాల్సి ఉంది.

**- కొట్టె రవీందర్ ,**
**పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్**






## కూకట్‌పల్లిలో సందడి చేసిన సినీనటి లావణ్య త్రిపాఠి

### కాంచీపురం నారాయణి సిల్క్స్ వస్త్ర షోరూమ్ ప్రారంభం



**హైదరాబాద్, ఆగస్టు 10(నినాదం న్యూస్):** ప్రముఖ సినీనటి లావణ్య త్రిపాఠి శని వారం కూకట్ పల్లిలో సందడి చేశారు. ఇక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన "కాంచీపురం నారాయణి సిల్క్స్ వస్త్ర పోరూమ్ ను ఆమె ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణి సిల్క్స్ డైరెక్టర్ సి.వి. ఎస్. అభినయ్ మాట్లాడుతూ.. పట్టుచీరలలో నాణ్యతకు, వైవిధ్యానికి పెద్దపీట వేస్తూ 2013లో కాంచీపురం నారాయణి సిల్క్స్ ప్రస్థానం ప్రారంభమైందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ ఇప్పుడు కూకట్ పల్లి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పక్కనే తమ 11వ షోరూమ్‌ను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మగువలు మెచ్చే సరికొత్త డిజైన్ చీరల కలెక్షన్స్ తమ షోరూమ్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఏ డిజైన్ కు ఆ డిజైన్ ప్రత్యేకంగా... విభిన్న రంగుల్లో నాణ్యమైన పట్టుచీరలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సంప్రదాయ చీరలకు అధునాతన శైలిని మేళవించి. నాణ్యతను రంగరించిన పట్టుచీరల సముదాయంగా నారాయణి సిల్క్స్ మంచి గుర్తింపు పొందిందన్నారు. కంచిపట్టు, ధర్మవరం, ఆరణి, గద్వాల్, కోటా, పోచంపల్లి,మహేశ్వరి, కోయంబత్తూర్, బెనారస్,చందేరి వంటి అనేక రకాల సంప్రదాయ చీరలు ఇక్కడ లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ సిల్క్స్ డైరెక్టర్లు ప్రసాదరావు, వెంకటేశ్వర్లు, రాజమౌళి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అభిమానులకు థాంక్స్ చెప్పిన మహేశ్ బాబు



తన అభిమానులను ఉద్దేశించి నటుడు మహేశ్‌బాబు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. శుక్రవారం తన పుట్టినరోజుని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన థాంక్యూ చెప్పారు. 'నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మీరు పంపించిన సందేశాలు, చూపించిన ప్రేమాభిమానాలు చూసి ఆనందంతో ఉప్పొంగిపోయా. మీరందరూ ఈ స్పెషల్ డేని నాకు మరింత ప్రత్యేకంగా మారేలా చేశారు. ప్రతి ఏడాది మీరు నాపై చూపిస్తోన్న ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. లవ్ యూ' అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'లవ్ యూ అన్నా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారీ కటౌట్లు ఏర్పాటుచేసి కేకులు కట్ చేసి తమ ప్రేమను చాటుకున్నారు. మరోవైపు, మహేశ్ నటించిన 'మురారి' మూవీ రీ రిలీజ్ అయ్యింది. ఈసందర్భంగా ఆయా థియేటర్ల వద్ద సినీప్రియుల సందడి కనిపించింది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది ఆరంభంలో 'గుంటూరుకారం'తో ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు మహేశ్. ప్రస్తుతం ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం సన్నద్ధమవుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. మహేశ్ 29వ చిత్రమిది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించ బోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు.

సినిమా నినాదం

## బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌లో చిరంజీవి



బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'అన్‌స్టాపబుల్'. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో కొత్త సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయి. కొత్త సీజన్ సరికొత్త సర్‌ప్రైజ్‌లతో సిద్ధమవుతోంది. ఇప్పటికే చిత్ర పరిశ్రమలోని కథానాయకులు, దర్శకులు, ఇతర ప్రముఖులతో సందడి చేసిన ఈ షో ఇప్పుడు మరింత జోష్‌తో సాగనుంది. ఈసారి ముఖ్య అతిథిగా అగ్ర కథానాయకుడు చిరంజీవి రాబోతున్నారు. అధికారికంగా ప్రకటన వెలువడటమే తరువాయి. చిరు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడవచ్చని టాక్ వినిపిస్తోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో చిరంజీవి, బాలకృష్ణలది ప్రత్యేక స్థానం. మాస్ హీరోలుగా వాళ్లకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి స్టార్‌లు ఒకే వేదికపై కనిపిస్తే, అభిమానులకు అంతకుమించిన వినోదం ఏముంటుంది. చిరుతో పాటు, మరో అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా ఈ సారి పాల్గొంటారని తెలుస్తోంది. వీళ్లతో పాటు, మరికొన్ని సర్‌ప్రైజ్ ఉంటాయని తెలుస్తుంది. దీనిపై 'ఆహా' నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## నేడు వరుణ్ తేజ్ మట్కా ఫస్ట్ లుక్ విడుదల



మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణెలిష్ తర్వాత వచ్చిన గని, ఈ3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958–1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.



## ఎన్టీఆర్ ఫ్యామిలీ నుంచి మరో జూనియర్



సీనియర్ నటుడు దివంగత నందమూరి తారక రామరావు ముద్దుల మనవడు జూనియర్ ఎన్టీఆర్ కాదని టాలీవుడ్ సీనియర్ దర్శకుడు వైవీఎస్ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశాడు. నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు నందమూరి తారకరామారావును వైవీఎస్ చౌదరి టాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్న విషయం తెలిసిందే. తెలుగమ్మాయి వీణరావు ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఆస్కార్ విజేతలు కీరవాణి సంగీతం, చంద్రబోస్ సాహిత్యాన్ని అందించబోతున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌కి ముద్దుల మనవడు జూ. ఎన్టీఆర్ కదా అని అడుగగా..వైవీఎస్ మాట్లాడుతూ.. ఎవరు చెప్పారు సీనియర్ ఎన్టీఆర్‌కి ముద్దుల మనవడు జూ. ఎన్టీఆర్ అని.. అది అబద్ధం. తారక్ రామరావు గారికి ఇష్టమైన మనవడు జూ. ఎన్టీఆర్ అయితే మిగత మనవళ్లు ఇష్టం లేరని అంటున్నారా. అంటూ ఎదురు ప్రశ్నించారు. సీనియర్ ఎన్టీఆర్‌కి అతని కుటుంబంలో ఉన్న అందరు సమానమే. అంటూ వైవీఎస్ తెలిపాడు.

## గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య

దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మి' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷–టై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741